నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
సోమవారం
10.11.2025


# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇంటింట ప్రచారం నిర్వహించిన

## నవాబు పేట్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు

## అంతమోల్ల దయాకర్ రెడ్డి

## "బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపై మండలం**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా ఎల్లారెడ్డి గూడా, శ్రీనగర్ కాలనీ లో మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని గెలిపించవలసిందిగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంతమొల్ల దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్, కార్యదర్శి అభిషేక్ రెడ్డి, రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, కేసిఆర్ సేవాదళ్ అధ్యక్షులు మాణిక్ రెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, మండల నాయకులు బక్కని శేఖర్, చిట్టిగిద్ద గ్రామ కమిటీ అధ్యక్షులు రామచందర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





# జూబ్లీహిల్స్ ప్రజల చూపు బిజెపి వైపు లంకల దీపక్ రెడ్డిదే విజయం కమల వికాసం ఖాయం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా శేరిలింగంపల్లి బిజెపి నాయకులు ఆఖరి రోజున వినూత్నంగా ప్రచారం చేసారు. బిజెపి పార్టీ గురించి నాయక గణం దక్షత ను ఓటర్లకి వివరిస్తూ ప్రచారంను నిర్వహించారు. ఈ దేశం నేడు ప్రపంచం ముందుకు వచ్చింది ప్రతి భారతీయుడు గర్వంగా తలెత్తాడు. పేదల జీవితంలో వెలుగు వెలిగింది, రైతుకు ఆదరాభిమానాలు పెరిగాయి, యువతకు అవకాశాలు విస్తరించాయి.ఇది సాధ్యమయ్యింది ఒక్క నాయకుడి దిశానిర్దేశంతో నరేంద్ర మోదీ ఆయన చూపించిన మార్గం దేశాన్ని మాత్రమే కాదు, ప్రతి భారతీయుడి హృదయాన్ని మార్చింది.దేశానికి సేవ చేయడం ఒక ధర్మమని, ప్రజల భవిష్యత్తు కోసం పని చేయడం ఒక గౌరవమని మోదీ మనందరికీ నేర్పారు. బిజెపి అంటే సేవ, బిజెపి అంటే నిబద్ధత, బిజెపి అంటే అభివృద్ధి. మాటలతో కాదు, పనులతో ప్రజల మనసులు గెలుచుకుంది.స్వచ్ఛ భారత్ మిషన్తో స్వచ్ఛతను అందించింది, ఉజ్వల యోజనతో మహిళలకు గౌరవం ఇచ్చింది, ఆయుష్మాన్ భారత్ తో ఆరోగ్యం అందించింది, పి ఎం కిసాన్ యోజనతో రైతుకు బలం ఇచ్చింది.ఇది మోదీ నాయకత్వం మాటలు కాదు, మార్పు చూపించిన పాలనజూబ్లీహిల్స్‌లో ఈ మార్పును కొనసాగించే శక్తి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ది ఆయన బిజెపి తత్వాన్ని నమ్మిన, ప్రజలతో మమకారం ఉన్న, సేవ పట్ల నిబద్ధత కలిగిన నాయకుడు.రాజకీయ పదవి కాదు ఆయన లక్ష్యం ప్రజల విశ్వాసం ఆయన ధ్యేయం. ఆయన గెలుపు అంటే జూబ్లీహిల్స్ అభివృద్ధికి నాంది.ప్రతి ఇంటి దరిదాపుల్లో ఆయన పేరు ఇప్పుడు నమ్మకానికి చిహ్నంగా మారింది. అందుకోసం జూబ్లీహిల్స్ ఓటర్లు కమలం పువ్వు గుర్తు ఓటు వేయాలని అభ్యర్థించారు. గరికపాటి మోహన్ రావు (మాజీ రాజ్యసభ సభ్యులు) హృదయాన్ని తాకే మాటలు చెప్పారు నరేంద్ర మోదీ నాయకత్వం దేశానికి గౌరవం తెచ్చింది.ఇప్పుడు తెలంగాణలో అదే అభివృద్ధి దిశలో ముందుకు నడవాలి.జూబ్లీహిల్స్‌లో బిజెపి గెలవడం అంటే మోదీ కి బలం, ప్రజలభవిష్యత్తుకు భరోసా లంకల దీపక్ రెడ్డి మోదీ విజన్‌ను మన ప్రాంతానికి తీసుకువస్తున్నారు ఇది ప్రజల విజయం అవుతుంది.ఈ కార్యక్రమంలో నల్లూరి పట్టాభిరామ్, సీనియర్ పార్టీ నాయకులు కన్నికంటి ప్రభాకర్ రావు రాజకీయ విశ్లేషకులు, మియాపూర్ మీడియా కన్వీనర్ నరేష్, రమేష్, కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చే సి సి రోడ్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవం..

**కాప్రా నీలగిరి వార్త ..**

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ఆదివారం కాప్రా డివిజన్ పరిధిలోని వినాయక నగర్ ఫేస్ 3 లో 10 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన సి సి రోడ్ నిర్మాణ పనుల శంకుస్థాపన కి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్ , బద్రుద్దిన్ ,ఇంద్రయ్య మహేష్ ,గిల్బర్ట్ ,రవీందర్ ,చందు , కాలనీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ , వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ , సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిందే

## – బీసీ రిజర్వేషన్ సాధన సమితి

## ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిందేనని బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు. కామారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ని కల సమయంలో కామారెడ్డి కేంద్రంగా కర్ణాటక సీఎంతో ప్రకటన చేయించిన విధంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిందేనని 42శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు. 42శాతం రిజర్వేషన్ సాధనలో భాగంగా కామారెడ్డి పట్టణంలో ఈనెల 15న నిర్వహించనున్న బీసీ ఆక్రోశ సభ సన్నాహక సమావేశాన్ని పట్టణంలోని ఆర్?అండ్?బీ గెస్ట్ హౌస్?లో ఆదివారం నిర్వహించారు.అనంతరం మీడియా మాట్లా డుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ 23 శాతం నుంచి 42 శాతానికి పెంచు తామని, విద్య, ఉద్యోగాలలో 42 శాతం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధి కోసం ఏడాదికి 20వేల కోట్లు ఖర్చు చేస్తామని.. ఒక్కో మండలంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి నవోదయ స్టాండెడ్?లో విద్య అందిస్తామని చెప్పారన్నారు. జిల్లాకు ఒక బీసీ కళాశాల ఏర్పాటు చేస్తామని, కులవృత్తులు, కుల సంఘాలకు చేయూతనిస్తామని హామీ ఇచ్చి మరిచారన్నారు.2023లో కాంగ్రెస్? ప్రభుత్వం ఏర్పాటయితే కులగణన కోసమే ఏడాది సమయం తీసుకున్నారని.. నాడు ఆర్టికల్ 342(ఏ)3 కింద కులగణన చట్టం చేయవచ్చని ఓ చట్టాన్ని తాను రాసిచ్చానని తెలిపారు. దాని ప్రకారం కాకుండా వేరే విధంగా ఇచ్చారన్నారు. రిజర్వేషన్ రాద్ధాంతం జరుగుతుంటే ముసాయిదా డ్రాఫ్ట్ ఇచ్చానని తెలిపారు. తమిళనాడు తరహాలో తెలంగాణలో కూడా రిజర్వేషన్ పెంచుకోవడానికి చట్టాన్ని రాసి ఇస్తే దానిని చూడలేదన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇదొక్కటే మార్గమని సీఎంను పిలుచుకుని ముసాయిదా తయారు చేసుకుని రెండు బిల్లులు తయారు చేసినట్లు పేర్కొన్నారు. ఈ రెండు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్?కు పంపిస్తే ఆయన కేంద్రానికి పంపారని తెలిపారు. ఆ తర్వాత పంచాయతీరాజ్ చట్టం సవరణ చేస్తూ ఇచ్చిన జీవోలను సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉన్నాయని స్టే ఇస్తే సుప్రీంకు వెళ్లారని తెలిపారు. దీనికి 9వ షెడ్యూల్ చేర్చడమే పరిష్కార మార్గమని బీసీలను చైతన్యం చేయడం కోసం సభలు నిర్వహి స్తున్నట్టు తెలిపారు.తాము ఏ పార్టీ సంఘానికి అనుబంధం కాదని జస్టిస్? ఈశ్వరయ్య



స్పష్టం చేశారు. రిజర్వేషన్ కోసం సీఎం రేవంత్ రెడ్డి సిన్సియర్?గా ప్రయత్నం చేయలేదని, ప్రధానిని కలవలేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ పట్ల బీజేపీకి చిత్తశుద్ధి లేదని, బీజేపీ బీసీల పార్టీ కాదన్నారు. రిజర్వేషన్ అమలు చేస్తే కాంగ్రెస్?కు పేరొస్తుందని, తద్వారా అన్ని రాష్ట్రాల నుంచి ఈ డిమాండ్ పెరుగుతుందని రిజర్వేషన్ అమలు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్?కు కూడా చిత్తశుద్ధి లేదన్నారు. 2017లోనే బీఆర్ఎస్ కులగణన ఎందుకు చేయలేదని, బీసీ రిజర్వేషన్ కోసం ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు.
బీఆర్ఎస్ కూడా చారిత్రాత్మక తప్పిదం చేసిందన్నారు. బీజేపీ తో కాంప్రమైజ్ అయి 33 శాతం నుంచి 23 శాతానికి తగ్గించుకుందన్నారు. ప్రస్తుతం పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్లాల్సి వస్తే 23శాతంతోనే వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఈనెల 15 తర్వాత అన్ని జిల్లాలలో సభలు నిర్వహిస్తామని, అన్ని జిల్లాల్లో కమిటీలు వేస్తామని పేర్కొన్నారు. ఆ తర్వాత జాతీయ స్థాయిలో ఉద్యమిస్తామని చెప్పారు. అనంతరం ఈ నెల 15న నిర్వహించే సభ కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో ఆల్ ఇండియా బీసీ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు విజయ భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాధర్ యాదవ్, జిల్లా సీనియర్ న్యాయవాది సిద్దిరాములు, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు భూమన్న, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు విఠల్, గౌడ సంఘం జిల్లా కార్యదర్శి బాలార్జున్ గౌడ్, బార్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ సునీల్ గౌడ్, బీసీ న్యాయవాదుల జనరల్ సెక్రెటరీ దేవరాజు గౌడ్, చేతి వృత్తుల సంఘం జిల్లా కన్వీనర్ వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో మాగంటి సునీతమ్మను భారీ మెజారిటీతో గెలిపించండి

## కాంగ్రెస్ పార్టీ చేసే అబద్ధపు మాటలను నమ్మకండి

## కాంగ్రెస్ పార్టీ గెలిస్తే నరకమే చూస్తారు

## బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు

## టైగర్ కృష్ణయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నేడు తాజ్ కృష్ణ హొటల్లో జరిగిన ముఖ్య మంత్రి మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీ హిల్స్ బై ఎలక్షన్ లో ఓడిపోతున్నామనే భయంతో,అసహనంతో , అబద్దాలు మా ట్లాడి, రాష్ట్ర ప్రజలను, జూబ్లీహిల్స్, హైద రాబాద్ ప్రజలను, తప్పుదోవ పట్టిస్తు న్నాడని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు, టైగర్,కృష్ణయ్య విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మంత్రులు, నాయకులు, ఎన్ని అబద్ధాలు మాట్లాడిన, జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి.సునీతమ్మ గెలుపుని ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు టిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతమ్మను గెలిపించాలని డిసైడ్ అయిపోయారని, గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ప్రజలకు ఎన్నికల ముందు ఆచరణకు అమలుగాని అడ్డగోలు హామీలు ఇచ్చి, అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి పాలన చేతకాక , ప్రతిపక్ష పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ పైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పైన అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని, డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని, కృష్ణయ్య విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను, ఏ ఒక్కటి గూడ అమలు చేయలేదని, కృష్ణయ్య ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కి జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కడుతున్నారని భారీ మెజార్టీతో గెలుస్తారని అర్థమైన ముఖ్యమంత్రి సహనాన్ని కోల్పోయి తను ఏం మాట్లాడుతున్నాడో తనకే అర్థం కావడం లేదని, ప్రెస్టేషన్లో ప్రతిపక్ష పార్టీ నాయకులను వారి చేసిన అభివృద్ధిని మర్చిపోయి, బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని అంతా తనే చేసినట్టుగా, కాంగ్రెస్ పార్టీ చేసినట్టుగా, చెప్పుకోవడం జరుగుతుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా రేవంత్ రెడ్డి చేస్తున్న అబద్ధ ప్రచారాన్ని ఆయన చేతగాని పాలనను గమనిస్తున్నారని, అన్నారు. గత 26 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలనను రాష్ట్ర ప్రజలు చూశారని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని కృష్ణయ్య ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా హైదరాబాదులో హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చడం తప్ప విలువైన భూములను అమ్మడం తప్ప, పెద్దపెద్ద కాంట్రాక్టర్లను, పారిశ్రామికవేత్తలను, బెదిరించి డబ్బులు వసూలు చేయడం తప్ప ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, చేసింది ఏం లేదని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీ గుండాలకి ,రౌడీలకి, టికెట్లు ఇచ్చి ప్రజలను భయభ్రాంతులను చేసి, వందల కోట్ల రూపాయలు ఎలక్షన్లలో పంచిపెట్టి, గుండాలతో, రౌడీలతొ, రిగ్గింగ్ చేయించి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎంతకైనా దిగజారి గెలవాలని చూస్తుందని విమర్శించారు. పది ఏళ్లలో బి ఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , చేసిన అభివృద్ధిని హైదరాబాద్ ప్రజలకు తెలుసునని, భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి జరుగుతుందని తెలుసుకున్నారని, అందు కోసమే జూబ్లీహిల్స్ బై ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మను గెలిపి ంచాలని హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రజలు నిశ్చయించుకున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ని జిమ్మిక్కులు చేసినా, ఎన్ని ఆటంకాలు సృష్టించిన, ఎన్ని అక్రమ కేసులు బనా యించిన, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపును ఎవరు ఆపలేరని, కృష్ణయ్య ధీమా



వ్యక్తం చేశారు .11వ, తేదీన జరిగే పోలింగ్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కృష్ణయ్య జూబ్లీహిల్స్ ప్రజలకు పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా నుండి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారానికి వెళ్లి ప్రచారంలో భాగస్వామ్యులైన బి.ఆర్.టి.యు వికారాబాద్ జిల్లా నాయకులకు ప్రత్యేకమైన అభినందనలు కృష్ణయ్య తెలియజేశారు.

**అభినందనలతో......**
**మీ.... టైగర్ కృష్ణయ్య**
**టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు.**
**రాష్ట్ర ఉపాధ్యక్షులు**
**తెలంగాణ రాష్ట్రం.**

# కామారెడ్డి పట్టణంలో ఎంఐఎం నూతన కార్యవర్గం ఎన్నిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




కామారెడ్డి పట్టణంలోని బతుకమ్మ కుంటలో గల ఉర్దూ భవనంలో ఎంఐఎం పార్టీ సీనియర్ ఫార్మర్ అధ్యక్షులు నయీమ్ అస్సాన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నయీమ్ అస్సాన్ మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు ఎంపీ అసరుద్దీన్ ఓవైసీ కామారెడ్డి ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులుగా మహమ్మద్ ఒబైద్ అలీ, జనరల్ సెక్రెటరీగా మహ్మద్ అబ్దుల్ సమాద్, జాయింట్ సెక్రెటరీగా మొయిద్ అస్సాన్ , జాయింట్ సెక్రెటరీగా యూసుఫ్ అలీ , ట్రెజర్ గా మహ్మద్ షబ్బీర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా అన్ను బాయ్, కసిం, ముషారఫ్ బాయ్ , అబ్దుల్ జాలీఫ్ లను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు ఎంపీ అసరుద్దీన్ ఓవైసీ మాపై గౌరవంతో మాకు పదవులు ఇచ్చినందుకు కామారెడ్డి పట్టణ శాఖ తరపున ప్రత్యేకంగా అసరుద్దీన్ ఓవైసీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు, మా మీద నమ్మకంతో మాకు పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు తమ వంతు ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు.

# కొవ్వూరులో న్యాయ విజ్ఞాన సదస్సు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు రాష్ట్ర మరియు జిల్లా కోర్ట్ ఆదేశాల మేరకు మండల న్యా య సేవ సంస్థ కొవ్వూరు వారి ఆధ్వ ర్యం లో నవంబర్ 9 లీగల్ సర్వీస్ డే సందర్భంగ కొవ్వూరు మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం న్యా య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ . కార్యక్రమాని కి ముఖ్య అథితిగా ప్రినిసిపాల్ జూనియర్ సివిల్ జడ్జి జి. సాయి కృష్ణ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ నవంబ ర్ 9వ తేదీ న లీగల్ సర్వీస్ ప్రారంభం అయి%శీ%దని కొవ్వూరు కోర్ట్ ల లో మండల లీగల్ సర్వీస్ కమిటి ఎం. ఎల్. సి.ఉంటుందని అందులో న్యా య వాదులు పెట్టు కొనే స్తోమత లేని వారు దరఖాస్తు పెట్టు కొంటె ఉచితం గా న్యా య వాది ని నియమిస్తారని అన్నారు. అల గే లీగల్ ఎవరెన్స్ ప్రోగ్రాం స్ వల్లనా ప్రజ లకు చట్టాల గురుంచి అవగాహనా కలుగుతుందని ప్రజలు చైతన్య వంతులు అవుతారని తెలియజేసారు. లోక్ అదాలత్ ల వల్లనా రాజి దగపడిన సివిల్ కేసులు మరియు క్రిమినల్ కేసులు పరిస్కార మవుతయని ప్రజ లకు సమయం మరియు డబ్బు ఆదా అవుతాయ ని అన్నారు. ఈ కార్యక్రమం లో బార్ ప్రెసిడెంట్ వి. నాగ మురళి బార్ సెక్రటరీ రాజ్ నాధ్ సింగ్. ప్యానెల్ న్యాయవాదులు పి. హరీష్ ఎం. శ్రీవల్లి. ఎం. రఘు మున్సిపల్ మేనేజర్ మున్సిపల్ ఏ. ఇ, ఐ. సి.డే. సి.సూపెర్వైస ర్లు మెప్మా సూపెర్వైసర్లు ఐ. సి. డి. ఎస్ సిబ్బంది. మేప్మా సిబ్బంది. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# కామారెడ్డి జిల్లా ఐ డి ఓ సి లో వందేమాతరం గేయాలాపన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వందేమాతరం 150వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత జాతీయ గీతం "వందేమాతరం" రచయిత బంకిం చంద్ర చటర్జీ ఈ కీర్తి గీతాన్ని రచించిన సందర్భంగా, భారత ప్రభుత్వం ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో సామూహికంగా వందేమాతరం గేయాలాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం భాగంగా కామారెడ్డి జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కంప్లెక్స్ ప్రాంగణంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మదన్ మోహన్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు. ఈ సందర్భంగా అధికారులంతా దేశభక్తి, ఐక్యత, స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ గేయం భారత స్వాతంత్ర్య సమరంలో పోషించిన విశిష్ట పాత్రను స్మరించుకున్నారు.



## మానవత్వం చూపుతున్న మానవత సంస్థ సేవా కార్యక్రమం

**కొవ్వు రు నీలగిరి వార్త ప్రతినిధ**

తాళ్లపూడి వెన్నెముక సమస్యతో బాధపడుతూ కాళ్లు, చేతులు స్పర్శ లేక మంచానికే పరిమితమయ్యి మెడిసిన్, వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న తాళ్ళపూడి గ్రామవాసి బొల్లిపో బేబికుమారికి మానవత తరపున 6 వేలు, సంస్థ జాయింట్ సెక్రటరీ పెమ్మాడి దుర్గాప్రసాద్ 500 కలిపి మొత్తంగా 6,500 రూపాయల ఆర్థికసాయం అందజేశారు.




# నగరంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో పథ సంచలన్ ఘనంగా నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నగరంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో పథ సంచలన్ ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న శతాబ్ది ఉత్సవాలలో భాగంగా, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఇందూర్ నగర శాఖ ఆధ్వర్యంలో పథ సంచలన్ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ అర్బన్ అర్బన్ నియోజకవర్గ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ప్రత్యేక అతిథిగా పాల్గొని, స్వయంసేవకులతో కలిసి పట్టణంలోని పలు కాలనీల గుండా సాగిన పథ సంచలన్‌లో నడిచి, దేశభక్తి నినాదాలతో ప్రజల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దేశ సేవలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాత్ర ఎంతో కీలకం. ప్రతి విపత్తు సమయంలో సహజమైనా, సామాజికమైనా ం స్వయంసేవకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవలు అందిస్తున్నారు. సమాజ నిర్మాణంలో, సాంస్కృతిక విలువల పరిరక్షణలో ఆర్ ఎస్ ఎస్ అత్యంత ప్రాధాన్యమైన పాత్ర పోషిస్తోంది," అని అన్నారు. పథ సంచలన్‌లో పెద్ద సంఖ్యలో స్వయంసేవకులు పట్టణ వీధుల్లో క్రమశిక్షణతో ప్రదర్శన నిర్వహించారు. దేశభక్తి గీతాలు, నినాదాలతో నగరం ఉత్సాహభరిత వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఇందూర్ నగర స్వయంసేవకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# గ్రామ సమస్యలను పరిష్కరిస్తున్న టిడిపి నేత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామంలో గ్రామ సమస్యలను పరిష్కరిస్తున్న టిడిపి నేత ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ పంగిడి గ్రామంలో ఇసుక ర్యాంపు కాలనీకి రోడ్డు సమస్య గురించి జొన్న బాలకృష్ణకి పలువురు. గ్రామస్తులు తెలియజేయగా బాలకృష్ణ తన సొంత నిధులతో రోడ్డు పిచ్చ మొక్కలు చెట్లతో అల్లుకుపోయిన పుంతని సుమారు నాలుగు మీటర్లు ఉన్న రోడ్డును ఐదు మీటర్లు గా జెసిబి సాయంతో సరి చేయడం జరిగింది ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ రోడ్డుమీద ప్రయాణించే కాలనీవాసులు ఎదురుగా వచ్చే ఏ వాహనాన్ని అయినా తప్పించుకుని వెళ్లడానికి పెద్దలకు కానీ పిల్లలకు గాని రోడ్డు మీద ప్రయాణించే ప్రయాణికులకు గాని ఎవరికైనా వీలుగా ఉండే విధంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయడమే మా లక్ష్యంగా భావించి ఐపంగిడి దేచర్ల గ్రామాలకి మరింత మా సహాయ సహకారాలు అందిస్తామని తెలుగుదేశం పార్టీ మరియు కూటమి ప్రభుత్వం ద్వారా హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ నెంబర్ బొల్లా నాగరాజు ఐటీడీపీ సిరిబొమ్మల నరేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



# పీఎం జన్మన్, జనరల్ కేటగిరి ఇళ్ళకు పది లక్షల కేటాయించాలి

**మంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయితీ,పీఎం జన్ మన్ జనరల్ కేటగిరీ ఇల్లులకు 10 లక్షల రూ,కేటాయించాలి,ఈ నెల 10 న తహసీల్దార్ కార్యాలయంలో జరిగే ధర్నాకు లబ్ధిదారులు పాల్గొని విజయవంతం చేయాలి,ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నేత లక్ష్మీపురం సర్పంచ్ కొర్రా. త్రినాధ్ మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో కోడపుట్,ే ంందుగూడ, మూవు లపుట్టు, మొంజ్జగూడ,జబడ,బిర్రిగూడ,సుత్తిగూడ,కర్లపోదోర్,దాబుగూడ, అర్లాయిపుట్,తుమిడిపుట్ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి పీఎం జన్ మన్ ద్వారా మంజూరు అయిన ఇల్లులకు బకాయి బిల్లులు చెల్లించాలని,జనరల్ కేటగిరీ అలాగే పీఎం జన్ మన్ ఇల్లులకు 10 లక్షల రూ, కేటాయించాలనీ డిమాండ్ చేశారు,నిర్మాణ సమగిరి అయిన సిమెంటు,స్టీల్,ఇటుక,ఇసుక,కాంక్రీట్ ఇలా అన్ని రకాలుగా విపరీతంగా ధరలు పెరిగిందని అందుకు అనుగుణంగా యూనిట్ కాస్ట్ పెంచాలని డిమాండ్ చేశారు,రేపటికి తహసిల్దార్ కార్యాలయంలో జరిగే ధర్నాకు లబ్ధిదారులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు, ఇందులో గ్రామస్థులు కె.మలేష్,శుక్రన్న,నగేష్,గోపాల్,తిరుపతి పాల్గొన్నారు,



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు వ్యాపార సంఘం

### బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామక్రిష్ణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఆదివారం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీ నర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి సరిత మూడవ కుమార్తె సౌభాగ్య లక్ష్మి పవన్ లను వారి స్వగృహం వేములవాడ నందు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు ప్రతాపరా మకృష్ణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు. శ్రీ రాజరాజేశ్వర వ్యాపార సం ఘం అధ్యక్షులు పిన్నింటి హనుమన్లు కనపర్తి హనుమాన్లు మరియు వారి కుటుంబ సభ్యులు బొడిగే రాజు రజని కుందెన వినోద్ హిమజా కళాకారులు వ్యాపార వేత్తలు తదితరులు పాల్గొన్నారు.





# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో విజయం కోసం ప్రత్యేక పూజలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం డివిజన్ ఇంచార్జ్ రేణుక చౌదరి ఆధ్వర్యంలో తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా నవీన్ యాదవ్ విజయం సాధించాలని ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. అలాగే రైమత్ నగర్ డివిజన్ లో,విస్తృత ప్రచారం చేపడుతున్నారు ప్రచారంలో పాల్గొంటూ చేయి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పార్టీ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గద్వాల మాజీ జడ్పీచైర్మన్ సరిత, మెదక్ గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని, వెంగాల్ రావు నగర్ డివిజన్ ఇంచార్జ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యూత్ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..



# నూతన దంపతులకు ప్రముఖుల ఆశీస్సులు!

### సాయిల్ కుమారుడి వేడుకలో సందడి చేసిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**

ఎల్లారెడ్డి లోని ముత్యపు రాఘవులు పంక్షన్ హాల్‌లో జరిగిన మున్సిపల్ సీనియర్ ఎంప్లాయ్ సాయిలు కుమారుడు వివాహ వేడుకలో పాల్గొని కొత్త దంపతులను ఆశీర్వదించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి ఏ సిఎస్ వైస్ ఛైర్మన్ ప్రశాంత్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాజే తిరుపతి, పోచయ్య , పలువురు నాయకులు పాల్గొన్నారు.



# రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న లక్కబత్తిని రవికుమార్

### 40 వ సారి రక్తదానం

### అత్యవసర పరిస్థితుల్లో ఉన్న యువకునికి సకాలంలో ప్లేట్ లెట్స్ అందజేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**

**నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిజి హెచ్ వైద్యశాలలో అత్యవసరంగా లింగంపేట్ చెందిన శ్రావణ్ (20) కు ఏ పాజిటివ్ తెల్ల రక్తకణాలు అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వ యకర్త డాక్టర్ బాలు ను సంప్రది ంచడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్క బత్తిని రవికుమార్ వెంటనే స్పందించి కేబీఎస్ రక్తనిధి కేంద్రంలో ప్లేట్ లెట్స్ ను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్కబత్తిని రవికుమార్ నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమైన వ్యక్తి అని కోట్ల రూపాయల డబ్బులు ఉన్న ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడానికి ముందుకు రాని నీటి తరుణంలో తోటి వారి ప్రాణాలను కాపాడాలని ఉద్దేశంతో సంవత్సరంలో నాలుగు సార్లు ఎర్ర రక్త కణాలను మూడుసార్లు తెల్ల రక్త కణాలను అందజేస్తూ సేవ చేయడానికి డబ్బు అవసరం లేదని మంచి మనసు ఉంటే చాలు అనే సందేశాన్ని ఇస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా నిలవడం జరిగిందని అన్నారు. గతంలో ఎన్నో సందర్భాల్లో దూర ప్రాంతాలకు వెళ్లి కూడా సకాలంలో గర్భిణీ స్త్రీల కోసం,వివిధ ఆపరేషన్ల నిమిత్తమై, డెంగ్యూ వ్యాధి బాధితులకు సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచిన రవికుమార్ కు అభినందనలు తెలియజేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి యువత ముందుకు రావాలని అన్నారు.

# నిర్లక్ష్యం ఖరీదు నిండు ప్రాణం..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి నిర్లక్ష్యంతో వాహనం నడిపిన డ్రైవర్ కారణంగా వలస కూలీ కాచు ప్రసాద్ మృతి చెందిన ఘటన మందమర్రి మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. మండలంలోని ఊరు మందమర్రి గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ కేంద్రంగా గుత్తదరుడు చేపట్టిన పనులో బీహార్ జిల్లాకు చెందిన కాచు ప్రసాద్ 43 ప్రమాదవశాత్తు మృతి చెందరు. విషయం తెలుసుకున్న పట్టణ సిఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్ లు ఘటన స్థలానికి చేరుకుని మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతు మధ్యానం భోజనం అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న ప్రసాద్ నిద్రిస్తున్న సమయంలో సిమెంట్ మిల్లర్ డ్రైవర్ లక్ష్మణ్ వాహనాన్ని నిర్లక్ష్యంగా ప్రసాద్ మీద నుండి నడిపినట్లు తెలిపారు. ఈ ఘటనలో ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



# వనభోజనాల తో ఐక్యత, స్నేహభావం పెంపొందుతాయి..

## శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్...

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**



కార్తీక మాస వనభోజనాలతో ఐక్యత, స్నేహభావం పెంపొందుతుందని శేరి లింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. బీహెచ్ఈఎల్ ప్రభుత్వ కాలేజీ ఆవరణలో తెలంగాణ శ్రీవాసవి ఆర్యవైశ్య ఐక్యవేదిక వారు , బీహెచ్ఈఎల్ ఓబీసీ అసోసియేషన్ ఆఫీస్ వద్ద గోకుల్ కల్చరల్ , వెల్ఫేర్ అసోసియేషన్ యాదవ సంఘం , వివిధ సామజిక వర్గాల ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్తీక మాస వనభో జన కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు టీజి భరత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వివిధ సామాజిక వర్గాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక వనభోజనాల కార్యక్ర మంలో కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఒకే చోట చేరి సామూహిక భోజనాలు చేయ డం అభినందనీయమన్నారు. చెట్ల నీడలో భోజనం చేయడం ద్వారా ప్రకృతితో మనకున్న బంధాన్ని గుర్తు చేసుకుంటామని అన్నారు. బంధువులు, స్నేహితులు, శ్రేయో భిలాషులు, సంఘ సభ్యుల మధ్య ఐక్యత, స్నేహభావం సంతోషాలను పెంపొందించు కుంటామని అన్నారు. ప్రకృతిని కాపాడుకోవడం అలాగే పిల్లలకు సంస్కృతిని పరిచయం చేసే గొప్ప సాంప్రదాయం కలిగిన పండుగ కార్తీక మాస వనభోజనాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజీరా గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గజ్జల యోగానంద్, సురేష్ కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, నటరాజ్, మల్లేష్, శ్రీనివాస్, సత్యం, వినయ్, పలువురు ప్రముఖులు, తెలంగాణ శ్రీ వాసవి ఆర్యవైశ్య ఐక్యవేదిక , గోకుల్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ బిహెచ్ఇఎల్ యాదవ సంఘం సభ్యులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ మాతృసంఘం రాష్ట్రఅధ్యక్షులు మదన్మోహన్ చారి జన్మదిన వేడుకలు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**



విశ్వకర్మ ముద్దుబిడ్డ, తెలంగాణ రాష్ట్ర విశ్వ కర్మ మాతృ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి 63వ పుట్టినరోజు వేడుకలు సికింద్రాబాద్ లోని విశ్వకర్మ సం ఘం భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు నియోజక వర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి, రవీందర్ చారి లుపాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదన్మోహన్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, వారు ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని సమాజ సేవతో పాటు, విశ్వకర్మ సంఘం కి విశిష్ట సేవలను అందించాలని ఈ సందర్భంగా అభిలషిం చారు. వివిధ శాఖలలో పనిచేస్తున్న అధికా రులు, అనధికారులు, ప్రముఖుల జన్మదిన శు భాకాంక్షల వెల్లువతో అంగ రంగ వైభవంగా జన్మదిన వేడుకలు కోలాహలంగా ఘనంగా నిర్వహించారు.

## జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా బిసి సంఘాలప్రచారం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

వికారాబాద్ జిల్లా బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు శంకర్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో పరిగి నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సహప్రచారం చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి ప్రముఖ బీసీ నాయకుడు బి.సిబిడ్డ ను ఆశీర్వదించి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారంలో పాల్గొని ఓటర్ల కి విజ్ఞప్తి చేస్తూ భారీ మెజార్టీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శంకర్ యాదవ్, జింకల యాదయ్య యాదవ్, పాండు ముదిరాజ్, అర్.కె సాయన్న ముదిరాజ్, బండి రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, కృష్ణ పద్మశాలి బిసి నాయకులు పాల్గొన్నారు...




## ప్రియతమ నాయకుడు భీమ్ భరత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మేనేపల్లి శివప్రసాద్

**నీలగిరి వార్త**

చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ ఆమెను భీమ్ భరత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు తన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకుడు భీమ్ భరత్ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా దేవుని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో. నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు వెంకట్. యావపూర్ నాయకులు యాదగిరి అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మా ప్రియతమ నాయకుడు టైగర్ భీమ్ భరత్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

చేవెళ్ల ముద్దుబిడ్డ కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ ప్రియతమ నాయకుడు భీమ్ భరత్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో చేసుకొని నిండు నూరేళ్లు మా అందరికీ అండదండలుగా ఉండి మా అందరిని చూసుకొని ఉండాలని మీలాంటి మంచి మనసున్న నాయకుడు మా అందరికీ సపోర్టుగా ఉండే విధంగా ఉండాలని నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని కోరారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ పేర్కొన్నారు.




## చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఫామైన భీమ్ భరత్ కు

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నవాబుపేట్ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నవాబు పేట్ మండలంచేవెళ్ల ముద్దు బిడ్డ మన ప్రియతమ,అభిమానా నాయకుడు పామేనా భీమ్ భరత్ అన్న చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ అన్న జన్మదినోత్సవం సందర్భంగా స్వగృహం లో జన్మదిన వేడుకలలో పాల్గొని శు భాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వేంకట్ రేడ్డి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోలీస్ మల్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు శ్రీధర్ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆర్కతల మాజీ సర్పంచ్ వడ్డే రాములు గోపాల్ రెడ్డి కృష్ణారెడ్డి ఉప సర్పంచ్ సంగారెడ్డి మల్లేశం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్ ఎన్ ఎస్ యు ఐ టిప్పు సుల్తాన్ భుజంగం అద్నాన్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ యువజన సంఘం కార్యనిర్వాహన కమిటి నియామకం

**నీలగిరి వార్త/మిర్యాలగూడ/నవంబర్ 9**

మండలంలోని అంబేద్కర్ యువజన సంఘం కార్యనిర్వహణ కమిటీనీ అధ్యక్షుడు పుట్టల మధు నియమించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యక్షులుగా గుడుగుంట్ల కిరణ్, ఒంటెపాక వంశీ ప్రధాన కార్యదర్శిగా రమణపల్లి పండు సహాయ కార్యదర్శులుగా దైద సంజయ్(లడ్డు)కోశాధికారి మాతంగి రీగన్ సలహాదారులుగా బొంగర్ల గిరి దైద గిరి పుట్టల గౌరవసలహాదారులుగా పుట్టల నాగయ్య గుడుగుంట్ల సుందర్, పుట్టల నాగయ్య, లను నియమించినట్లు పేర్కొన్నారు.




## గ్రామంలో సంచరించే అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి: ఎస్సై అజ్మీర రమేష్

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

కొండమల్లేపల్లి మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో ఒక దొంగ స్వామిని నిలదీసిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ కు చెందిన ఒక స్వామి శివమాల ధరించిన ముసుగులో గ్రామంలోని ఇల్లు తిరుగుతూ శివునికి అభిషేకం చేయాలని చందాల రూపంలో నగదు వసూలు చేస్తున్నాడు. ఈ క్రమంలో ఒక ఇంటి దగ్గర ఒక మహిళ 100 రూపాయలు ఇవ్వగా అతను ఆమెతో మీ ఇంట్లో దోషం ఉంది అని మాయమాటలు చెప్పి, వేయి రూపాయలు ఇస్తే నేను దానిని తొలగిస్తానని తెలిపినాడు. అందుకు ఆ మహిళ నమ్మి అతనికి ?1000 ఇచ్చినది తర్వాత అనుమానం వచ్చి పక్క గ్రామంలో తెలిసిన వ్యక్తి ని పిలిచి అతనిని ఎంక్వయిరీ చేయగా అతను దొంగ స్వామి అని గుర్తించినారు. ఇట్టి విషయాన్ని వెంటనే కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ అజ్మీర రమేష్ కి తెలుపగా అతను వచ్చి విచారించి అతను ఒక మతిస్థిమితం లేని వ్యక్తి అని తెలిపారు. అలాగే ప్రజలు ఇలాంటి దొంగ స్వాముల మాటలు నమ్మి మోసపోవద్దని, తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**మద్దిరాల నీలగిరి వార్త నవంబర్ 10**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ మద్దిరాల మండల వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం రెడ్డిగూడెం గ్రామ పంచాయతీ ఆఫీసులో నిర్వహించడం జరిగింది ఓపి 80 మందికి చూడడం జరిగింది ఆపరేషన్ కి 15 మందిని గుర్తించడం జరిగింది అద్దాలు 20 మందికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మద్దిరాల మండల అధ్యక్షులు దుగ్యాల రవీందర్ రావు ప్రధాన కార్యదర్శి రేసు వెంకన్న కోశాధికారి బెడిద వెంకన్న లయన్స్ కటకం మహేందర్ తోనుకునూరి అశోక్ గ్రామ పెద్దలు నాగెల్లి శ్రావణ్ కుమార్ మారెల్లి యాకయ్య దారం ప్రభాకర్ సంద శ్రీనివాస్ భీమరాజు వెంకటమల్లు విజన్ టెక్నీషియన్ బంగారు స్వాతి క్యాంప్ ఆర్గనైజర్ బాణాల వీరేందర్ చారి మరియు తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఎంబిబిఎస్ సీటు సాధించిన పేద ఇంటి బిడ్డకు నలబై వేల ఆర్థిక సహాయం

**నీలగిరి వార్త/మిర్యాలగూడ/నవంబర్ 9**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన ఎల్లయ్య మార్తమ్మ దంపతుల కుమార్తె సబిత నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి సిద్దిపేట ఆర్వీఎం మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు ఎల్లయ్య మార్తమ్మ కూలి పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు చాలా పేద కుటుంబం కావడంతో వారి కుమార్తె సబితకు మెడికల్ కళాశాలలో చేర్పించడానికి ఆర్థిక సహాయం అందించాలని దాతలను కోరడంతో వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యులు వెంటనే అందించి వైద్య విద్యార్థిని సబిత కుటుంబాన్ని సంప్రదించి ఎంబిబిఎస్ కళాశాలలో చేరడానికి కావలసిన ఆర్థిక సహాయం నలభై వేల రూపాయలను అందించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సబ్ ఇన్స్పెక్టర్ సైదులు గౌడ్ మాట్లాడుతూ మా గ్రామానిలోని పేద కుటుంబానికి చెందిన విద్యార్థిని సబిత చిన్నప్పటినుండి ప్రభుత్వ పాఠశాలలో మరియు ప్రభుత్వ గురుకులాలలో కష్టపడి చదివి ఎంబిబిఎస్ లో సీటు సాధించడం మా గ్రామానికి గర్వకారణం అన్నారు భవిష్యత్తులో వైద్య విద్య పూర్తి చేసుకునే వరకు ఎటువంటి సహాయం కావాలన్నా మా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు ప్రభుత్వ ఉపాధ్యాయులు వీరశేఖర్ మాట్లాడుతూ అన్ని ధనాలకన్నా విద్యాదానం చాలా గొప్పదని వైద్య విద్యలో సీటు సాధించిన సబితకు ఎటువంటి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని గ్రామ యువత సబితను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు



సాధించి గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సైదులు గౌడ్ జర్నలిస్టు షేక్ ఆరిఫ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు వీర శేఖర్ మచ్చా వెంకటేశ్వర్లు సైదా హుస్సేన్ మరియు పోలీస్ కానిస్టేబుళ్లు ఒగ్గు వెంకటేశ్వర్లు వీరాంజనేయులు జేఎల్ఎం రాగ్యా నాయక్, ఆర్ఎంపీ వైద్యులు ఓర్సు శ్రీనివాస్ గ్రామ పెద్దలు చిలుక విద్యాసాగర్ సామాజిక కార్యకర్త ఫర్వేజ్ ఎలిమినేటి అంజి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సుధా బ్యాంక్ పాలకమండలి ఎన్నికలు ఏకగ్రీవం

## బ్యాంకు చైర్మన్ గా మీలా మహదేవ్, వైస్ చైర్మన్ గా కక్కిరేణి చంద్రశేఖర్ ఎన్నిక

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

తేదీ 9. 11 .2025 ఆదివారం నాడు సూర్యాపేట హెడ్ ఆఫీస్ భవనం లో నిర్వహించిన సుధా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల అధికారి మురళీ రమణ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ గత పది రోజులుగా కొనసాగి ప్రశాంతంగా ముగిసింది. బ్యాంక్ చైర్మన్ గా మీలా మహదేవ్ ,వైస్ చైర్మన్ గా కక్కిరేణి చంద్ర శేఖర్ ,ఎన్నికైనారు. గత పాలకవర్గంలో ఉన్న డైరెక్టర్లు కక్కిరేణి చంద్రశేఖర్, డాక్టర్ మీలాసందీప్. అడ్వకేట్ ఏపూరి శ్రవణ్ కుమార్, బాణావత్ సుజాత, తిరిగి ఎన్నిక కాగా ,కొత్తగా అప్పం శ్రీనివాస్ , డాక్టర్ మిన్నా విజయలక్ష్మి, పటేల్ నరసింహారెడ్డి,తోట శ్యాంప్రసాద్ ,అనంతుల శారద, ఎన్నికయ్యారు. ఎన్నికైన పాలకవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. గత ఏడుసార్లుగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సహకార బ్యాంకుల చరిత్రలో ఒక రికార్డుగా ఎన్నికల అధికారి చెప్పుకొచ్చారు. బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ బ్యాంకు యొక్క పనితీరు బ్యాంకు అందిస్తున్న ఉత్తమ సేవల ఫలితంగా సుధాబ్యాంక్ పట్లవాటాదారులలోను ఖాతాదారులలోనూ అచంచలమైన విశ్వాసం ఉందని, ఈ ఎన్నిక ద్వారా తేటతెల్లమైనట్లు పేర్కొన్నారు. వాటాదారులందరూ ఈ ఎన్నికల ద్వారా మాపై ఉంచిన విశ్వాసాన్ని మరిన్ని మెరుగైన ఫలితాలతో నిరూపించుకుంటామని పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు.





# కార్మిక హక్కుల పోరాటాల సారథి సి.ఐ.టి.యు.

## సి.ఐ.టి.యు.3వ మండల మహాసభలోమాట్లాడుతు న్నజిల్లాకార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 9**

మునగాల: ఐక్యత,పోరాటం నినాదంతో ఏర్పడిన సీఐటీయూ దేశంలో కార్మికవర్గ హక్కులకోసం అనేక పోరాటాలు చేస్తుందని సి.ఐ.టి.యు.జిల్లాకార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సిఐటియు మునగాల మండల 3వ మహాసభల జెండా ఆవిష్కరణ కిన్నెర సరోజన చేయగా,సుందరయ్య భవనంలో కోల ఆంజనేయులు, బండారు గురవమ్మ అధ్యక్షతన జరిగిన మహాసభలో సి.ఐ.టి.యు.జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు ప్రారంభ ఉపన్యాసంచేస్తూ సి.ఐ.టి.యు.కార్మివర్గ పక్షపాతి గా ఈసమాజంలో శ్రమ దోపిడి అంతం చేయడానికి నిరంతరం కార్పోరేట్ పెట్టుబడిదారులతో పోరాడు తున్నదని .కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక హక్కుల పరిరక్షణ కోసం, కార్మికులను సంఘటిత పరుస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తూ గ్రామపంచా యతీ మున్సిపల్ కార్మికులు కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనకార్మికులు వి.ఓ.ఏ.లు ఉపాధిహామీ ఫీల్ అసిస్టెంట్లతో పాటుఅనేక రకాల పార్ట్ టైం గౌరవ వేతనఉద్యోగుల వేతనాల పెంపు కోసం,హమాలీ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని, పోరాడుతున్న సంఘం సి.ఐ.టి.యు. అన్నారు.ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, ఐద్వా రాష్ట్రకమిటీ సభ్యులు జె విజయలక్ష్మి, రైతు సంఘం జిల్లాఉపాధ్యక్షులు ఎస్కే సైదా, ఎం వెంకన్న, డి నాగరాజు, డి రవి, జి వెంకటేశ్వర్లు, కె ఈదయ్య, జె నరేష్,నాగరాజు, బి మంగమ్మ ఎల్ స్వప్న, ఎస్ ధనలక్ష్మి, జి ధనమ్మ,ఎన్ శేఖర్, సతీష్, సురేష్,హుస్సేన్, జి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.అనంతరం సి.ఐ.టి.యు.మండల కన్వీనర్ గా బచ్చలకూర






స్వరాజ్యం,తో పాటు 25 మంది కమిటీ సభ్యులను ఈమహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# అంతర్ జిల్లా ల వాలిబాల్ చాంపియన్ షిప్ పోటీల సెలక్షన్స్ ప్రారంభం

## ప్రారంభించిన సూర్యపేట జిల్లా వాలిబాల్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రహరి నాగరాజు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఉమ్మడి నల్గొండ జిల్లా వాలిబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గందూరి ప్రకాష్ ఆదేశాల మేరకు వాలిబాల్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించినట్లు సూర్యాపేట జిల్లా వాలిబాల్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రహరి నాగరాజు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు ఆదివారం నాడు నిర్వహించిన సెలక్షన్స్ ను చక్రహరి నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట లో నవంబర్ 13,14,15 వ తేదిలలో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ వాలిబాల్ చాంపియన్ షిప్ పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి పాల్గొనే జట్టును ఎంపిక చేయడం కోసం సూర్యాపేటలో ఆదివారం నాడు వాలిబాల్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గడ్డం వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి మన్నెం సీతారాం రెడ్డి, మోత్కూరి సందీప్, గుడిసె శేఖర్, రాచకొండ కృష్ణ, ఉపేందర్, నరేష్, మందడి కిరణ్, నవీన్, మీసాల శ్రీనివాస్, కొండలు తదితరులు పాల్గొన్నారు.



# స్వాములకు అన్నదాన కార్యక్రమం

## -అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నదానం చేయడం వలన పూర్వీకులకు మోక్షం లభిస్తుంది. -అన్నదానం స్వీకరించిన స్వాముల ఆశీర్వాదాలు దాతల జీవితంలో సానుకూల మార్పులు వస్తాయి. -అన్నదానం చేయడం అత్యున్నత పుణ్యకార్యం ఇది ఒకరి ఆకలిని వెంటనే తీర్చి సంతృప్తి పరుస్తుంది.

**మద్దిరాల నీలగిరి వార్త నవంబర్ 10**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిఒచడం జరిగింది మండల కేంద్రం మద్దిరాలలో ఆదివారం భూతం పావని వెంకన్న ( చలం) దంపతులు గృహంలో పటం పూజ నిర్వహించారు ఈ కార్యక్రమానికి అయ్యప్ప మరియు శివ భక్తులు హాజరై భజనలు చేస్తూ ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో పూజను నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా భూతం వెంకన్న (చలం) మాట్లాడుతూ అన్నదానం అన్ని దానాలలోకెల్ల గొప్పది మరియు పుణ్యం అని కొనియాడారు స్వాములకు అన్నదానం చేయడం వలన పాపాలు తొలగిపోతాయి మరియు స్వాముల ఆశీర్వాదములు దాతలకు సానుకూలతలను తెస్తాయి ఎందుకంటే అన్నం పరబ్రహ్మ స్వరూపంతో సమానం అని అన్నారు ఈ కార్యక్రమంలో తేలు కుంట్ల అంజయ్య గురు స్వామి సిలువేరు లింగయ్య గురు స్వామి రాంపాక



సత్తయ్య గురు స్వామి పాక వీరయ్య గురు స్వామి ఉమేష్ గురుస్వామి ధనియాల సింబయ్య నాయుడు గురుస్వామి కొమ్ము ఉప్పలయ్య గురుస్వామి అయ్యప్ప శివ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# "పరిమితికి మించి ఆటోలలో కూలీలను తరలిస్తున్న

## ఆటోల డ్రైవర్లకు, ప్రయాణిస్తున్న కూలీలకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 9**

మునగాల:ఆదివారం ఉదయం ఏడు గంటల సమయంలో మునగాల గ్రామంలో ఎన్ హెచ్ 65 హైవే పైన వెహికల్ చెకింగ్ చేస్తూ పరిమితికి మించి ఆటోలలో కూలీలను తరలిస్తున్నటువంటి ఆటోలను పట్టుకుని పోలీస్ స్టేషనుకు తీసుకొచ్చి ఆటో డ్రైవర్లకు మరియు అందులో ప్రయాణించేటటువంటి ప్రయాణికులకు కౌన్సిలింగ్ ఇచ్చి డ్రైవర్లు మరియు వేకిల్స్ కి డాక్యుమెంట్స్ లేకుండా వాహనాన్ని నడపరాదని ప్రయాణికులు కూడా పరిమితికి మించి వాహనాలలో ప్రయాణించి ఇబ్బందులకు గురి కావద్దని కౌన్సెలింగ్ ఇవ్వనైనది, అన్ని ఆటోలకి మోటార్ వెహికల్ ఆక్ట్ ప్రకారం ఫైన్ వేయనైనది ఆటో డ్రైవర్లు ఫైన్ వేసిన తర్వాత కూడా మళ్లీ అదే తప్పు చేస్తే అట్టి వెహికల్స్ ని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం. వి. ఐ. కోదాడ గారికి పంపించబడును కావున మునగాల మండల ఆటో డ్రైవర్లు మరియు ఓనర్లు చుట్టుపక్కల గ్రామాల ఆటో డ్రైవర్లకు అందరికి కూడా పోలీస్ వారితరపున హెచ్చరిక పరిమితికి మించి కూలీలనుతరలించినట్లయితే చట్టప్రకారంగా చర్యలు కూడా తీసుకోబడతాయని ఎస్సైబి ప్రవీణ్ కుమార్ తెలిపారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యం లో కర్నాటిపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

## ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేత 15 మందికి కంటి శాస్త్ర చికిత్సలు గుర్తించిన

**దేవరకొండ నీలగిరి వార్త**

గతించిన వారి జ్ఞాపకాలకు గుర్తు చేసుకుంటూ పేదల కోసం ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేదల ముంగిటికి వైద్యాన్ని అందించడం ద్వారా కీర్తిశేషులు శకుంతల రెడ్డి ఆత్మకు శాంతి చేకూరుతుందని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి అన్నారు. దేవరకొండ మండలంలోని కర్నాటి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సిఐ వెంకట్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్తో, గుండె, కంటి, షుగర్ ,బిపి, ఈసీజీ ,స్త్రీల సమస్యల సమస్యలకు చికిత్సలు నిర్వహించి 101 మంది వైద్యం చేయించుకోగా 15 మందికి కంటి శాస్త్ర చికిత్సలు గుర్తించి ఉచితంగా కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ సెక్రటరీ లకుమారపు మల్లయ్య, ట్రెజరర్ కొండూరు ఆంజనేయులు, క్యాంపు చైర్మన్ చిలుకూరి కాశీనాథ్, గాజుల రాజేష్, ఎస్




రాము చౌహాన్ , నల్లగాసు సత్యనారాయణ, పీజే సామ్సన్ ,రఘురాం నాయక్, వెంకటేశ్వరరావు, జైపాల్ రెడ్డి, ఆప్తమలిస్టు హరి, దాత నల్లమాద కేశవరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి , సంతోష్ రెడ్డి, మునుకుంట్ల మునిందర్ రెడ్డి, డాక్టర్లు నిఖిల్, డాక్టర్ షైనీ, సర్వేశ్, దుర్గ ,మమత, శ్రీదేవి, తులసి నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో 10 రోజులు పాల్గొన్న రాష్ట్ర యువజన

## కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ..

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళరావు నగర్ మరియు యూసఫ్ గూడ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారి గెలుపే లక్ష్యంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి అధ్వర్యంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పది రోజుల పాటు విస్తృతంగా ప్రచారం చేశారు.. డోర్ టు డోర్ వెళ్ళి హస్తం గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్ గారిని గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలోపాలేరు నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు,,ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు,రాజీవ్ గాంధీ,కుమ్మరి వీరబాబు తదితరులు పాల్గొన్నారు....





# మొంథా తుఫాన్ నష్టం అంచనాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మొంథా తుఫాన్ నష్టం అంచనాల వ్యవసాయ అధికారులు, క్షేత్ర స్థాయిలో రైతుల పొలాలను సందర్శించి పక్కాగా నివేదిక తయారు చేయాలని, ఏ ఒక్క నష్టపోయిన రైతు మిగలకుండా ప్రతి ఒక్కరిని కవర్ చేయాలని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.నిర్నిత నమూనా లో తుఫాన్ నష్టం అంచనా నివేదిక లు సమర్పించాలని అధికారులను ఆదేశించారు . పంచాయతీ రాజ్, ఆర్అండ్బి రోడ్లు ఎంత మేరకు మరమ్మత్తులకు గురైందనే అంశాలను క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పూర్తి ఆధారాలతో నివేదిక సిద్ధం చేయాలని, తాత్కాలిక మరమ్మత్తులు, శాశ్వత మరమ్మత్తులకు ఎంత వ్యయం అవుతుందో అంచనాలతో సహా వివరాలు సమర్పించాలని తెలిపారు.విద్యుత్ శాఖ సంబంధించి దెబ్బతిన్న పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ వివరాలు అందించాలని అన్నారు. నీటి పారుదల శాఖ పరిధిలో దెబ్బతిన్న చెరువులు, కాల్వలు, నీటివనరుల వివరాలు సమర్పించాలన్నారు. ఇతర నిర్మాణాలు, దెబ్బతిన్న ఇండ్ల సంఖ్య, చనిపోయిన పశువులు, గొర్రెలు, పౌల్ట్రీ తదితర వివరాలను పక్కాగా తయారుచేసి నష్టపోయిన ప్రజలకు సహాయం చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు.



# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సినీనటుడు రాజ్ తరుణ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి దేవస్థానం ఆలయానికి విచ్చేసిన సినీ హీరో రాజ్ తరుణ్ నీ ఆలయ సూపర్డెంట్ ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ ఓరుగంటి పూర్ణ తోనుపునూరి వీరన్న అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అర్చకులు ఆశీర్వచనం తీసుకున్నారు హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ కాకతీయుల ఆరాధ్య దైవం ఉన్నటువంటి ఓరుగల్లు భద్రకాళి అమ్మవారిని సందర్శించుకుని పూజా కార్యక్రమాలలో నిర్వహించడం సంతోషకరంగా ఉందని తెలిపారు ఆలయ సిబ్బందికి మరియు డైరెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# సంపద సృష్టిస్తున్న కార్మికుల బతుకులు భారమైతున్నాయి






**సంపదను సృష్టిస్తున్నది కార్మికులు అయితే, ఆ సంపదను కార్పొరేటర్లు దోచిపెడుతున్న పాలకులు**

**వర్గచైతన్యంతో కార్మికులకు ఉద్యమించాలి టి యు సి ఐ జిల్లా క్లాసులలో వక్తలు**

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం 45 కోట్ల భారత కార్మిక వర్గం దేశ సంపదను సృష్టిస్తుంటే పోగుపడిన జాతి సంపదను, సహజ వనరులను పాలకులు కార్పొరేట్ వర్గాలకు దోచిపెట్టి దేశాన్ని, ప్రజలని పేదరికంలోకి విడుస్తున్నారని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ అన్నారు ఆదివారం నాడు నేలకొండపల్లిలో అమరవీరుల ప్రాంగణంలో జరిగిన జిల్లా రాజకీయ తరగతులలో ఆమె పాల్గొని,కార్మిక ఉద్యమ చరిత్ర అనే క్లాసును బోధించారు. ఆమె మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం వారి వ్యాపార సామ్రాజ్య విస్తరణ కోసం ప్రజలను ప్రపంచం మార్కెటును దోపిడీ చేసేందుకు సామ్రాజ్యవాదులు పాలకవర్గాలు కలిసి ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె అన్నారు. లక్షల కోట్ల ధనాన్ని, బ్యాంకులను లూటీ చేస్తున్న కార్పొరేట్లను కాపాడుతూ, సంపద సృష్టిస్తున్న కార్మిక వర్గానికి అప్పులు అవమానాలు ఆకలి ఇచ్చారని ఆమె అన్నారు.కుటుంబనిర్వహణ, చదువులు, ఇంటికిరాయి కోసం అప్పులు చేసి బతుకులు భారమై ఆత్మహత్యల పాలవుతున్న స్థితి ఏర్పడిందని ఆమె అన్నారు. ప్రజల పన్నులతో ఏర్పడ్డ జాతి ఆదాయాన్ని కూడా రకరకాల పేరిట పాలకులు ప్రజాప్రతినిధులు సౌకర్యాలు కోసం వాడుకుంటున్నారే తప్ప కార్మికుల కోసం వేతనాల కోసం కేటాయించడం లేదని ఆమె ఆందోళన చెందారు. అధిక ధరలు అనారోగ్యం విద్య వైద్యం తదితర కనీస సౌకర్యాలు భారమవుతున్న కారణంగా కార్మిక వర్గం బతుకులు రోజురోజుకి భారంగా మారుతున్నాయనిరు. రోజుకు 12 గంటలు పాటు శ్రమిస్తూ రక్తాన్ని చెమటగా మార్చుతూ పని చేస్తున్న కార్మిక వర్గానికి ఎందుకు కడుపు నిండటం లేదో ఆలోచించాలని ఆమె కోరారు.ఉన్న హక్కులను రద్దుచేసి నాలుగు లేబర్ కొడులు తీసుకువచ్చి కార్మికులను, ఫ్యాక్టరీ యజమానులు దోపిడీ చేసుకునేందుకు రాజ మార్గాన్ని ఏర్పాటు చేశారని ఆమె వివరించారు. ప్రపంచ కార్మిక ఉద్యమ చరిత్రలో హక్కుల కోసం సౌకర్యాల కోసం అసమాన త్యాగాలు చేసి పోరాడి హక్కులు సాధించిన చరిత్ర ఉందని ఆమె గుర్తు చేశారు. కార్మికుల పోరాటంతో అనేక హక్కులు చట్టాలు వచ్చాయని తిరిగి ఈరోజు వాటిని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని దీనిపై పెద్ద ఎత్తున కార్మిక వర్గ సుహృతో 45 కోట్ల కార్మికులకు ఐక్యంగా సంఘటన ఏర్పడి కార్మిక ఉద్యమాలు ముందుకు తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం నిర్మాణం పని విధానం అనే క్లాసును బోధించిన జిల్లా కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ దేశంలో అనేక అసమానతలు ఉన్నాయని కార్మికుల మధ్య కూడా కుల మత,ప్రాంతీయ,సాంస్కృతిక అసమానతలు పనిచేస్తున్నా యని వాటిని వదిలేసుకుని ఏకశిలా సదృశ్యంగా మారి దోపిడీ వర్గాన్ని ఓడించి కార్మిక వర్గ రాజ్యాంగం స్థాపించేందుకు ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ క్లాసులకు అధ్యక్ష వర్గంగా అధ్యక్షుడు కే వెంకన్న పి రాందాస్ వ్యవహరించగా సిపిఐ ఎంఎల్ మాస్లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య ప్రారంభ ఉపన్యాసం చేశారు. తరగతులలో అమరవీరుల సంతాప పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సి వై పుల్లయ్య కే శ్రీనివాస్ డి శ్రీను ఆవుల అశోక్ లాల్మియా పుల్లారావు శరత్ పేరబోయిన వెంకన్న పుల్లన్న ఉపేందర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో అదునాతన వైద్య సేవలందిస్తున్న నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్





**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ (ఎం) కార్యాలయంలో జరిగిన 35వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 144మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీతో, మూత్రపిండాల వ్యాధులు, మూర్చ వ్యాధులు పక్షవాతంతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. జయశ్రీ కంటి హాస్పిటల్ ఖమ్మం వారిచే39మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని అందువలన ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కోసం నిరంతరం ఎన్టీఆర్ ఫౌండేషన్ పాటుపడుతుందని తెలియజేశారు. వైద్య సేవలు అందించిన డాక్టర్ ఏటు కూరి రామారావు ఎంబీబీఎస్ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ కోదాడ డాక్టర్ రంజిత్ రావెళ్ల ఎంబీబీఎస్ ఎండీ (జనరల్ ఫిజీషియన్ ), డాక్టర్ గుడిపూడి రాజేష్ ఎంబిబిఎస్ డిఎన్బి చెవి ముక్కు గొంతు వైద్యనిపుణులు డాక్టర్ అడపా జయశ్రీ ఎంబీబీఎస్ ఎంఎస్ ఆప్తమాలజీ (నేత్ర వైద్య నిపుణులు ), వైద్య సేవలకు సహకారం అందించిన వసుంధరా ఒకేషనల్ కాలేజ్ కన్వీనర్ ఈగ అనిల్ కుమార్ గార్లకు సేవలందించిన వాలంటీర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీపీ చెక్ చేసి,మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, , తానీషా ఎన్జీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి మాటూరి శేషగిరిరావు కీర్తిశేషులు సుగుణ గార్ల దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యంగారు అల్పాహార వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే వీ రామిరెడ్డి,కోశాధికారి గొడవర్తి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, షేక్ జమాల్ పాషా,, దండా సూర్యనారాయణ, వాలంటీర్ సేవలు అందించిన మంకెనపల్లి నరసింహారావు, వల్లంచెట్ల భాస్కరరావు ,.కొత్త సోమశేఖర్ , దండా సైదారావు,, షేక్ అబ్దుల్ నబీ, అబ్దుల్ రహీం,సామాల మల్లికార్జున్,, వసుంధర ఒకేషనల్ కాలేజ్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను తొలగించేంత మా పోరాటం ఆగదు

**15న చలో అచ్చంపేట**

**గుంజేడులో,బొగ్గుట్ట, చిరుమళ్ళలో సన్నాహక సభలు**

**9న ఆసీఫాబాద్ కు ఆదివాసీలు లక్షలాదిగా తరలిరావాలి**

**ఆదివాసి 9 తెగల జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ వెల్లడి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 9:**

ఎస్టీ జాబితా నుండి వలస లంబాడీలను తొలగించడమే లక్ష్యంగా విస్తృత ఉద్యమాలు నిర్వహించనున్నట్లు ఆదివాసి 9 తెగల కార్యచరణ సమితి చైర్మన్ చుంచు రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం బల్లేపల్లి లోని జేఏసీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు. వలస లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించేంతవరకు జేఏసీ జెండా, ఎజెండా ఒకటేనన్నారు. భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 15న చలో అచ్చంపేట కార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చెంచు తెగల సహకారంతో ర్యాలీ సభ నిర్వహిస్తామన్నారు. అనంతరం ఈ నెల 23న మహబూబాబాద్ జిల్లా గుంజేడులో, 30న ఇల్లందు బొగ్గుట్టలో, డిసెంబర్ 4న చిరుమళ్ళలో విస్తృత సన్నాహక సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 9న ఆసిఫాబాదులో జరిగే బహిరంగ సభ కు రాజకీయాలకతీతంగా ఆదివాసీలు లక్ష లాదిగా తరలిరావాలని పిలుపుని చ్చారు. తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ మాట్లా డుతూ... మైదాన ప్రాంత సమాజాన్ని పక్కదోవ పట్టిం చేందుకు పలువురు దుర్మార్గంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. లంబా డీల కుట్రలను తిప్పికొడతామన్నారు. అనంతరం చలో అచ్చంపేట, బొగ్గుట్ట, చిరుమళ్ళ వాల్ పోస్టర్ ను ఆవిష్కరిం చారు. ఈ సమావేశంలో ఆధార్ సొసైటీ అధ్యక్షులు కల్తీ వీరమల్లు, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కొట్నాక విజయ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధ బోయిన లక్ష్మీ నారాయణ, ఆదివాసి మహిళా చైతన్య శక్తి చైర్మన్ పూసం వెంకటలక్ష్మి, రాష్ట్ర అధ్యక్షులు కురసం పద్మజ, ఆర్టిఐ డేటా కమిటీ చైర్మన్ బట్టు వెంకటేశ్వర్లు, నల్లమల్ల చెంచుల ప్రతినిధి కాట్రాజు శ్రీను, జేఏసీ నాయకులు కుర్సం సీతారాములు, ముక్తి భాస్కరరావు, చిగుర్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ వృత్తి విద్యలో శిక్షణ పొందిన యువతీ, యువకులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మర్కజీ వారు తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష వారి సౌజన్యంతో ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల హనుమకొండలో జాబ్ మేళాను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదవడం ద్వారా మాత్రమే కాకుండా వృత్తి విద్యలను అభ్యసించడం ద్వారా కూడా యువత నైపుణ్యాలను పెంచుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందవచ్చునని తెలిపారు. అదే విధంగా వివిధ ప్రైవేట్ కంపెనీలు ప్రభుత్వ పాఠశాలలో వృత్తి విద్యలను అభ్యసించే విద్యార్థుల కొరకు అవకాశాలను ఇచ్చి వారి నైపుణ్యాలను పెంపొందించుకునే విధంగా అవకాశాలను కల్పించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో 2015 సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన ఈ వృత్తి విద్యా కోర్సులు 2030 నాటికల్లా అన్ని పాఠశాలకు విస్తరించనున్నట్లు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు.ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమం లో ప్రభుత్వ మర్కజీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి. రామారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ 1200 మంది నిరుద్యోగ యువత ఉద్యోగం కొరకు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతీ రాష్ట్రంలో సమగ్ర శిక్ష పరిధిలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో వృత్తి విద్యను అభ్యసించిన యువతీ, యువకులకు ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం కొరకు 24 ప్రైవేట్ కంపెనీలు ఇక్కడికి వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వృత్తి విద్య కోఆర్డినేటర్ బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ వృత్తి విద్యను అభ్యసించడం ద్వారా యువత తమ యొక్క నైపుణ్యాలను పెంచుకొని స్వయం ఉపాధిని పొందవచ్చునని, అదేవిధంగా ప్రభుత్వం కూడా వృత్తి విద్యలను ప్రభుత్వ పాఠశాలలో




ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఏం ఓ డాక్టర్ బి మన్మోహన్ , హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి జి.నెహ్రూ నాయక్, ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి. జగన్నాథం, వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ఒకేషనల్ టీచర్స్, ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు,ఎన్సిసి క్యాడెట్లు అధిక సంఖ్యలో ఉద్యోగార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం అంతా ఉద్యోగాల పర్వదినంగా కోలాహలంగా కనిపించింది.సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో వివిధ కంపెనీలకు ఎంపికైన 214 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఉద్యోగాలు పొందిన వారందరు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ని వృత్తి విద్య ను అభ్యసించడమే ఈనాటి మా విజయానికి కారణమని పేర్కొన్నారు వచ్చిన కంపెనీల సంఖ్య 24.రిజిస్ట్రేషన్ చేసుకుని జాబ్ మేళా లో పాల్గొన్న వారి సంఖ్య 682 ఉద్యోగాలకు ఎంపికైన వారి సంఖ్య 214 తెలిపారు.

# 32వ డివిజన్లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన పల్లం హరీష్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్లో ఆకారపు వీరలక్ష్మి ప్రభుత్వ పాఠశాలలో స్థానిక డివిజన్లో పేద ప్రజలకు ఉచిత వైద్య అందించడమే లక్ష్యంగా స్థానిక డివిజన్ పల్లం హరీష్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి గారు పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లం హరీష్ మాట్లాడుతూ డివిజన్ కి చెందిన పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండడమే లక్ష్యంగా అమ్మ నాన్న ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ రాబోయే రోజులలో డివిజన్లో ఉచిత వైద్య శిబిరాలు అనేక సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ఈరోజు ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో అనుభవాగ్నియులైన వైద్యుల ద్వారా చిన్నపిల్లల నుండి ముసలి వారి వరకు మహిళలకు అన్ని రకాల వైద్య సేవలు అందించడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో పల్లం హరీష్ తో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి , మేరిపల్లి వినయ్, బుదరపు హరికృష్ణ, బైరి ప్రతాప్, గౌడ సందీప్, రాజు (రాజా), శ్రీను, సమ్మయ్య యాదవ్, కేదారి పద్మ, బ్రహ్మం, సతీష్, తాళ్ళపెల్లి శివ, నీలం వినీత్, పల్లం విజయ్, గోపాల్, అంకుష్, ప్రభు సాగర్ మరియు వైద్యులు స్థానిక డివిజన్ ముఖ్య నాయకులు స్థానిక డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా

### ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ గారికి మద్దతుగా నేడు వెంగళరావు నగర్ 99వ డివిజన్ పరిధిలోని 211, 212, 213, 214, 215, 216 బూతుల పరిధిలో స్థానిక ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మాజీ గద్వాల జెడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య, కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ హిందూ ప్రియా ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమంలో ఇంటింటికి వెళ్తున్న ఎమ్మెల్యే నాగరాజుని ప్రజలు సాధారణంగా ఆహ్వానించి శాలువాతో సత్కరిస్తూ గారు వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రధానంగా కాలనీలో నీటి, విద్యుత్ వైర్ల సమస్యలు ఉన్నాయి అని నా దృష్టికి వచ్చిందని అభ్యర్థి గెలిచిన వెంటనే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలియజేస్తూ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు జూబ్లీహిల్స్ ప్రజల ఆత్మవిశ్వాసం కాంగ్రెస్ పక్షాన స్పష్టంగా కనిపిస్తోంది. గత ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు బీఆర్ఎస్ తెర వెనుక పనిచేసింది. ఈ సారి కూడా బీజేపీకి లాభం చేకూర్చేందుకు ఇరు పార్టీలు కలిసి కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ ప్రజలు ఈసారి ఆ మాయమాటలకు లోబడరు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ కే ప్రజల మద్దతు బీజేపీని గెలిపించేందుకు తహతహలాడుతున్న బీఆర్ఎస్ గత ఎంపీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు పనిచేసిన బీఆర్ఎస్ ఓటమి తప్పదని తెలిసే కాంగ్రెస్ పై



ఇరు పార్టీల తప్పుడు ప్రచారం. ఈ రెండు పార్టీల పట్ల జూబ్లీహిల్స్ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ నవంబర్ 11వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలను కోరిన చేసిన ఎమ్మెల్యే నాగరాజు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇన్చార్జులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# 27వ డివిజన్ లో యూనిఫామ్స్ కుట్టు కేంద్రం ప్రారంభించిన

### స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా వరంగల్ మండలము 27వ డివిజన్ పరిధిలో బాపూజీ విజ్ఞాన కేంద్రం నందు యూనిఫామ్స్ కుట్టు కేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ చింతాకుల అనిల్ చింతాకుల సునీల్ అన్న ఆర్పి లెక్క ధనలక్ష్మి అక్క రూప ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా అంగన్వాడి యూనిఫామ్స్ కుట్టే కార్యక్రమం ప్రారంభించిన కార్పొరేటర్ అదేవిధంగా కరీంనగర్ నివాసి పద్మక్క ద్వారా అంగన్వాడి బట్టలు ఇక్కడి ఉన్న మహిళలకు కుట్టుకోనుటకు అవకాశం కల్పించినందుకు పద్మక్కకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. రూప ఔట్సోర్సింగ్ ఏజెన్సీ వరంగల్ వారి సమక్షంలో అంగన్వాడి స్కూల్ యూనిఫామ్ కుట్టుట కొరకు బాపూజీ విజ్ఞాన కేంద్రం నందు 20 మిషిన్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షులుగా చింతాకుల అనిల్ అన్నగారు గ్రామ పెద్దలు వార్డు సభ్యులు సునీల్ అన్న సాగర్ అన్న అదే విధంగా మహ్మద్ పాషా కుమారస్వామి డాక్టర్ పరికి సుధాకర్ మేనేజింగ్ పార్ట్నర్ రూప అవుట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా మహిళలకు అంగన్వాడి యూనిఫామ్స్ కుట్టుటకు అవకాశం కల్పించడం జరిగింది చొప్పున దాదాపు 60 మంది మహిళలకు దుస్తుల పంపిణీ క్లాత్ పంపిణి గౌరవ కార్పొరేటర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. దుస్తులు కుట్టిన అభ్యర్థులకు నెల రోజులలోపు డబ్బులు ఇచ్చుటకు నిర్ణయించుకొని మహిళలందరికీ క్లాత్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గతంలో శిక్షణ పొందిన మహిళలు టీచర్స్ పాల్గొన్నారు పోలేపాక భాగ్య రాధిక కావటం సునీత పద్మ శోభారాణి టీచర్లు పాల్గొన్నారు.




### గజల్‌జి

**రచన: కట్టెకోల చిన నరసయ్య**

**చరవాణి: 9951260316**



అవినీతికి పాలకులే అండగుంటరని తెలియదు
ప్రజాస్వామ్య పాలనలో దోచుకుంటరని తెలియదు
అంబేద్కర్ మన వరలో దివ్యాస్త్రం పెట్టినాడు
ఓటువిలువ తెలిసికూడ మోసపోతరని తెలియదు
చదరంగం వ్యసనంలో బానిసలు ఎందరెందరో
సంక్షేమం బాటలోన దగాపడతరని తెలియదు
నియంతల పాలనలోన రాజ్యం ఇష్టా రాజ్యం
ప్రశ్నిస్తే జైళ్లు నోళ్లు తెరుచుకుంటవని తెలియదు
అందరమూ సమంగానె బ్రతుకుదాము కట్టెకోల
పోరాడితె పోయేదీ ఏమీ లేదని తెలియదు

# శుభకార్యంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన

### గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లో శుభకార్యములలో భాగంగా విక్రమ్ గౌడ్ కూతురు సారీ ఫంక్షన్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మీ రాజనాల శ్రీహరి.



# వైరా: ప్రమాదకరంగా మూలమలుపు

**నీలగిరి వార్త వైరాబీ/**

కేజీ సిరిపురం పుణ్యపురం మార్గంలో కేజీ సిరిపురం మూలమలుపు వద్ద ప్రమాదకరం ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే వాహనాలు కనపడక ముఖ్యంగా రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని వారు తెలిపారు .తక్షణమే అధికారులు స్పందించి. ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



# ధ్వంసమైన రోడ్డుకు మరమ్మత్తులు

**నీలగిరి వార్త వైరా!/కొణిజర్ల.**

ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు వైరా టు ఖమ్మం కు వెళ్లే దారిలో సమీపంలోఅక్కడక్కడ గుంటల పడటంతో వెహికల్స్ మీద పోయే వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా చిన్న చిన్న యాక్సిడెంట్లు కూడా జరుగుతున్నాయి .అని ఈ విషయాన్ని. నేషనల్ హైవే అథారిటీ అధికారికి సమాచారం ప్రజలు అందించడంతో వెంటనే నేషనల్ హైవే అథారిటీ అధికారి కిరణ్ మరియు అదే విధంగా కొణిజర్ల ఎస్సై సూరజ్ పల్లిపాడు నుంచి కొనిజర్ల మార్గమధ్యంలో ధ్వంసమైన రోడ్డుకు మరమ్మత్తులు వేయించడం జరిగింది.



# అకాల వర్షాలకు వరిపంటలు నష్టపోయిన రైతులు అధైర్య పడొద్దు"

### తెలంగాణప్రభుత్వం ఆదుకుంటుంది మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటేశ్వర్లు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**నవంబర్ 9**



మునగాల:మండలవ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలకు జిల్లా మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి, ఆదే శాల ప్రకారం,వరిపంట నష్టపోయిన ప్రతిరైతును తెలంగాణప్రభుత్వం ఆదుకు ంటుందని ,మండలకాంగ్రెస్ పార్టీప్రధానకార్యదర్శి జిల్లపల్లి వెంకటేశ్వర్లు అన్నారు, రైతులు ఎవరు కూడా అధైర్యపడుద్దని, మీ మీ గ్రామాల్లో వరి పంటలు నష్టపోయిన రైతులువ్యవసాయ శాఖ సంబంధించిన అధికారులు వచ్చినప్పుడు మీ యొక్క పంట యొక్క పూర్తివివరాలు అందజేసి ప్రభుత్వం అందించే సాయాన్ని అందుకోవాలని,ఈసందర్భంగా జిల్లపల్లి వెంకటేశ్వర్లు రైతులను కోరారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పాల క్యాన్ల పంపిణీ

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో..గద్దపాక డెయిరీ సభ్యులకు పాలక్యాండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ గద్దపాకలో మహిళల ఆధ్వర్యంలో పాలకేంద్రం నిర్వహించడం అభినందనీయమన్నారు. గతంలో మూలపడ్డ పాల కేంద్రాన్ని మళ్లీ తెరిచి మహిళల ఆధ్వర్యంలో పాల సేకరణ చేస్తూ కేంద్రాన్ని సక్రమంగా నిర్వహిస్తున్న అధ్యక్షులు, పాలకవర్గాన్ని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలకేంద్రం అధ్యక్షురాలు జక్కుల పద్మ, నిర్వాహకులు పలకల శ్యాంసుందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత వైద్య శిభిరం

## ఫస్ట్ ఎయిడ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో

## కొమ్ము గణేష్ అధ్యక్షులు

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కొత్తపల్లి పట్టణ ప్రథమ చికిత్స వైద్యుల సంఘం ఆధ్వర్యంలో నవంబరు 6న కరీంనగర్ కు చెందిన ఓ ప్రైవేటు ఫర్టిలిటీ సెంటర్ సహకారంతో పెళ్లయి పిల్లలు కానీ దంపతుల కొరకు కొత్తపల్లి వార్డు కార్యాలయలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరంలో సుమారు 20 మంది వరకు పెళ్లయి కొన్ని సంవత్సరాలు గడిచినా కాని వివిధ కారణాల చేత పిల్లలు కలుగని దంపతులు వచ్చి ఈయొక్క ఉచిత వైద్య శిభిరాన్ని ఉపయోగించుకున్నారు. వీరికి ఫర్టిలిటి స్పెషలిస్ట్ డాక్టర్ వి మీనశ్రీ రోగుల యొక్క సమస్యలు విని వారికి వివిధ రకాల పరీక్షలు రాశారు, ఉచిత వైద్య శిభిరంలో చూపించుకున్న దంపతులకు సుమారు 7500 రూపాయల పరీక్షలు కేవలం 1000 రూపాయలకే రాయితీతో చేశారు. వారి పరీక్షలలో వచ్చిన రిపోర్ట్ ఆధారంగా వారికి పూర్తి ట్రీట్మెంట్ ఉంటుందని తెలిపారు,ప్రథమ చికిత్స వైద్యుల సంఘం అధ్యక్షులు కొమ్ము గణేష్ మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో సుమారు 20 మంది దంపతులకు ఉచితంగా వైద్యం అందించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.ప్రథమ చికిత్స వైద్యులంటే వ్యాపారులు కారని, సేవాభావం కలవారని అన్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు మరియు పాలకులు స్పందించి ప్రథమ చికిత్స వైద్యులను గుర్తించి, తగిన శిక్షణలు ఇచ్చి ఆదుకోవాలన్నారు.మా సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య శిభిరం



నిర్వహించినందుకు ఫర్టిలిటి సెంటర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.యొక్క కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ ప్రథమ చికిత్స వైద్యుల సంఘం అధ్యక్షులు కొమ్ము గణేష్ తో పాటు తాజా మాజీ వార్డు సభ్యులు వాసాల రమేష్, గున్నాల రమేష్, ఫర్టిలిటి సెంటర్ మార్కెటింగ్ మేనేజర్ అన్వర్ హుస్సేన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సతీష్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భరోసా: వెంకటాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం!

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి

రైతులు తాము పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకోవడానికి వీలుగా, ప్రాథమిక సహకార సంఘం ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు సబ్ సెంటర్ వెంకటాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ ఏగుల నర్సిములు లాంఛనంగా ప్రారంభించి, కొనుగోలు ప్రక్రియను మొదలుపెట్టారు.ఈ సందర్భంగా చైర్మన్ నర్సిములు మాట్లాడుతూ... రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రంలోనే తమ వరి ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.కేంద్రంలో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, నాణ్యతా ప్రమాణాల మేరకు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ కేంద్రం ద్వారా వెంకటాపూర్ పరిసర ప్రాంతాల రైతులకు పెద్ద ఉపశమనం లభించినట్లయింది.



# వేములవాడ రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవ ప్రారంభం

## సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించిన ఆలయ ఈఓ ఎల్ రమాదేవి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు 22 అక్టోబర్ (బుధవారం) నుండి 20 నవంబర్ (గురువారం) వరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం 19వ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. ఆలయ ఈఓ ఎల్ రమాదేవి భీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు.కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిం చబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు మరియు ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా వాయనం పసుపు కుంకుమ అక్షింతలు గాజులు స్వామివారి ఫోటోను అందజేయడం జరిగినది వారి వెంట ఏఈఓ జయకుమారి పర్యవేక్షకులు పూజిత శ్రీకాంత్ చారి కూరగాయల శ్రీనివాస్ టి రాజేశ్వర్ గౌతమ్ ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# జాతీయ న్యాయ సేవల దినోత్సవం

## ఎల్లారెడ్డి హాస్టల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు:

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:

హైకోర్టు ఉత్తర్వుల మేరకు, జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా ఎస్సీ సంక్షేమ బాలికల హాస్టల్, ఎల్లారెడ్డి లో అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా బాలికలకు చట్టపరమైన హక్కులు, మహిళా రక్షణ చట్టాలు, ఉచిత న్యాయసహాయం పొందే మార్గాలు మరియు హెల్ప్‌లైన్ సేవల గురించి వివరించారు.ఈ అవగాహన సదస్సులో అడ్వకేట్ పద్మ పండరి, ఎస్సై బి. మహేష్, కోర్టు టైపిస్ట్ రాజ్ మోహన్, హాస్టల్ వార్డెన్ శారద, పిఎల్వి లింగమయ్య పాల్గొని విద్యార్థులకు చట్టపరమైన అవగాహన కల్పించారు. మహిళలపై హింస, గృహహింస, వరకట్న వేధింపుల నివారణ, మరియు ఫిర్యాదు విధానాలపై సమగ్రమైన సూచనలు ఇచ్చారు.నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు తమ చట్టపరమైన హక్కులపై అవగాహనతో ముందుకు సాగి, ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో న్యాయ చైతన్యం పెంపొంది మహిళా శక్తీకరణకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.




# 1651 రోజులుగా దాతల సహకారంతో పేదలకు అన్నదాన సేవలు

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1661 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున దాతలు అందించిన సహకారంతో లక్ష్మీగణపతి రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కూతురు పుట్టినరోజు సందర్భంగా లింగంపల్లి కిషోర్ లాస్యప్రియ కోడలు పుట్టినరోజు సందర్భంగా గోపన్నగారి మాధవి రాఘవేంద్ర శర్మ దంపతులు శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని ఒక్క పూటనైనా పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ వొడ్యాల వేణు పొలాస రాజేందర్ తోట రాజు లింగంపల్లి కిషోర్ లాస్యప్రియ దంపతులు మీడియా మిత్రులు గొట్టె మనోహర్ రాజేశ్వరి దంపతులు పాల్గొన్నారు



# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజు పల్లెకు చెందిన వనపర్తి మహేందర్ (38) ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన వేములవాడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ ఉప సర్పంచులు చింతలతాడేం మల్లయ్య, నల్ల సతీష్ రెడ్డి మరియు వనపర్తి పర్శ రాములు ఐత వెంకటేశం నర్సయ్య గౌడ్,ఆదిత్య, అనిల్ గౌడ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన జూనియర్స్ చెస్ ఛాంపియన్షిప్ పోటీలు






కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

కరీంనగర్లో కోతిరాంపూర్ లో గల అన్నమనేని గార్డెన్స్ లో విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జూనియర్స్ చెస్ ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా ముగిశాయి అని అకాడమీ డైరెక్టర్ అంత గిరి విశ్వనాథ్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు .ఈ టోర్నమెంట్ ముఖ్య సహకారాన్ని అందించిన ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్ సీఈవో ఆర్ ఎస్. పి .రెడ్డి తొలిఎత్తువేసి ప్రారంభించి మాట్లాడుతూ చెస్ మేధస్సును పెంపొందించే క్రీడ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫార్చ్యూన్ మెడికేర్ సంస్థ ద్వారా తమ డాక్టర్ల బృందం చేత ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులు విశ్వనాథ్ ప్రసాద్ , సమాఖ్య బాధ్యులు అంతగిరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ పోటీలకు గాను వివిధ జిల్లాల నుండి మొత్తంగా సుమారు 150 మంది క్రీడా చిన్నారులు పాల్గొన్నారు అని తెలిపారు .స్విస్ లీగ్ పద్ధతిలో ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అండర్ 10 ,అండర్ 12, అండర్ 14, అండర్ 18 కేటగిరీలలో గెలుపొందిన ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలకు గాను బహుమతులుగా టాబ్స్ ,సైకిల్స్ ,స్మార్ట్ వాచ్లు , యంగెస్ట్ ప్లేయర్స్ కి స్కూల్ బ్యాగ్ అందించడం జరిగిందని తెలిపారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శ్రీనివాస్, జార్జి రెడ్డి , మారుతి రామన్ లు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ కి చీఫ్ ఆర్బిటర్ గా మార్క అనిల్ , ఆర్బిటర్లుగా కొప్పర్తి శివయ్య , కొప్పర్తి శంకర్ , ముక్క సౌజన్య, గుర్రం కీర్తి, భవాని లు వ్యవహరించారు

# స్థానిక సంస్థఎన్నికలలోతెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ పోటీ...

## రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త




తెలంగాణ ప్రజారాజ్యం పార్టీలో యువతకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ అన్నారు ఆదివారం కరీంనగర్ లో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ జిల్లాలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ లో చేరడానికి చాలా మంది ఆసక్తి చూపెడుతున్నారు రాజకీయ నాయకులుగా మంచి నాయకత్వం గల నాయకులను తయారు చేయడం జరుగుతుందిఅన్నారు. అత్యధికంగా యువత కలిగిన మన రాష్ట్రములో చాలామంది యువకులు విద్యకు తగిన ఉద్యోగం లేకుండా సరైన ఉపాధి లేకుండా నష్టపోతున్నారు. ఇలా జరగకుండా ఉండాలి అంటే యువత రాజకీయరంగ ప్రవేశం చేయాలి. తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ పక్క లోకల్ అన్నారు. లోకల్ యువతకు చైతన్యవంతం చేయడమే తమ లక్ష్యం అన్నారు. యువత తలుచుకుంటే ఏదైనా చేయవచ్చు . కాబట్టి ఇప్పుడు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి . కాబట్టి ఈ యొక్క మార్పు పల్లెల్లో నుంచి పట్టణం వరకు చేరాలి గల్లి నుండి ఢిల్లీ వరకు చేరాలి అన్నారు.రాష్ట్ర నాయకులు రిటైర్డ్ ఐఏఎస్ కూనప రెడ్డి హరిప్రసాద్ ఆఫీసర్ రాష్ట్ర మహిళా నాయకులు విజయ రెడ్డి, ఉదయ సింగ్ కనమండ్ల నోవా పాల్గొన్నారు.

# చిన్నూరులో అభివృద్ధి పరుగులు

# ఎస్సీ వాడలో 8 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం!

చినూరు గ్రామ ఎస్సీ వాడలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద 8 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంపల వెంకన్న కొబ్బరికాయ కొట్టి ఈ అభివృద్ధి కార్యక్రమాలను లాంఛనంగా మొదలుపెట్టారు. ఇందిరమ్మ ఇళ్లు, సీసీ రోడ్ల మంజూరుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామంలో నమ్మకం పెరిగిందని, ఎమ్మెల్యే మదన్‌మోహన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ నేతలు హర్షం వ్యక్తం చేశారు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి (నాగిరెడ్డిపేట్/చినూరు గ్రామం)**

నాగిరెడ్డిపేట్ మండల్ చిన్నూరు గ్రామంలోని ఎస్సీ వాడలో స్థానిక ప్రజల చిరకాల కోరిక నేరవేరుస్తూ, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి మంజూరైన 8 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులను ఈ రోజు ప్రారంభించారు.ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశాల మేరకు, చిన్నూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంపల వెంకన్న గారు కొబ్బరికాయ కొట్టి ఈ అభివృద్ధి పనులను లాంఛనంగా మొదలుపెట్టారు.ఈ సందర్భంగా గంపల వెంకన్న మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో చిన్నూరు గ్రామానికి ఎలాంటి సంక్షేమ పథకాలు పెద్దగా అందలేదని, అయితే నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం అనూహ్యంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. అదేవి ధంగా ఎస్సీ వాడలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఏకంగా 8 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకుగాను ఎమ్మెల్యే మదన్‌మోహన్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పనులతో ఎస్సీ వాడలో బురద, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమ ప్రారంభంలో గంపల వెంకన్నతో పాటు మురళి గౌడ్, నారాయణరెడ్డి, మహేష్ రెడ్డి, కిష్టయ్య, చింటూ, రాకేష్, సుధాకర్, గంపల అంజయ్య, జయరాం, ఏసు, సాయిరాం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మహాలక్ష్మి అమ్మవారి బోనాల పండుగ

## - బోనం సమర్పించిన ఎమ్మెల్యే ధన్ పాల్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నిజామాబాద్ పట్టణంలోని 19వ డివిజన్ కంటేశ్వర్‌లో శ్రీ మహాలక్ష్మి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి బోనాల పండుగ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు ఇందూర్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై భక్తిపూర్వకంగా బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ, "మహాలక్ష్మి అమ్మవారి బోనాలు తెలంగాణ ఆచార%-%సాంప్రదాయాల ప్రతిబింబం. ప్రజల ఐకమత్యం, భక్తి, సాంస్కృతిక విలువలకు ప్రతీకగా ఈ పండుగ నిలుస్తోంది," అని పేర్కొన్నారు.ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణలు, భక్తుల పాల్గొనడంతో ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు భక్తిపూర్వకంగా బోనాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నాగోల్ల రవి, బిజెపి నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, మేకల సాయి ప్రవీణ్, బెండ ప్రసాద్, గుండు రవి, సాయిరాం, సాయిలు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధికి చిహ్నం గోపాల్‌పేట్ బస్టాండ్ నూతన రూపం

ప్రజలకు అతి త్వరలో అందుబాటులోకి శాసనసభ్యులు మదన్ మోహన్. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్‌మోహన్ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, నాగిరెడ్డిపేట్ మండల ప్రజల సౌకర్యార్థం బస్టాండ్ ఆధునీకరణ చివరి దశకు చేరుకుంది. శిథిలావస్థకు చేరిన గోపాల్‌పేట్ బస్టాండ్‌ను 37 లక్షల రూపాయల నిధులతో ఆధునికరిస్తున్నారు. బస్టాండ్ అతి త్వరలో ప్రజల వినియోగంలోకి త్వరలో రానుంది.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో శాసనసభ్యులు మదన్‌మోహన్ సారథ్యంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారు.ఎన్నికల సమయంలో నాగిరెడ్డిపేట్ మండల ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా, శిథిలావస్థకు చేరిన గోపాల్‌పేట్ బస్టాండ్‌ను ఆధునికరించే పనిని చేపట్టారు. ఈ బస్టాండ్ నిర్మాణం కోసం ఏకంగా 37 లక్షల రూపాయల నిధులను కేటాయించారు.



**ఆధునిక వసతులతో కొత్త రూపం:**

నూతనంగా ఆధునీకరించబడిన ఈ బస్టాండ్ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అందించనుంది. ఈ పనులు దాదాపు పూర్తి కావడంతో, అతి త్వరలోనే ఈ బస్టాండ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించి, నాగిరెడ్డిపేట్ మండల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ నిర్మాణాన్ని వేగవంతం చేశారు. హామీలు నెరవేరుస్తూ, ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నందుకు స్థానిక కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, ఆకిరి గంగిరెడ్డి, దివిటి కృష్ణయ్య , లక్ష్మణ్ ఠాకూర్, ఇమామ్ ,ఎమ్మెల్యే మదన్‌మోహన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్ షిప్ -2025 బ్రోచర్ ఆవిష్కరణ

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త :**

జీవీఆర్ కరాటే ఆకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన హైదరాబాద్, బషీర్ బాగ్ లోని ఎల్బీ ఇండోర్ స్టేడియంలో 20వ ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్ షిప్ 2025 పోటీలను నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ గోపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం కాచిగూడ లోని కార్పొరేటర్ కార్యాలయంలో కరాటే చాంపియన్ షిప్ బ్రోచర్ ను కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరాటే అనేది పిల్లలకు స్ఫూర్తిని కలిగించడమే కాకుండా, వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ పోటీల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవడానికి ఒక మంచి వేదిక లభిస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని, ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్, కరాటే మాస్టర్ ప్రవీణ్ చారి, ప్రదీప్, కరీం, బీజేపీ నేతలు లావణ్య, బి.భీమ్ రాజ్, ఎస్.రవియాదవ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# మాట తప్పని డైనమిక్ ఎమ్మెల్యే: నాగిరెడ్డిపేటలో అభివృద్ధి పరుగు

# - పోచారం జాతీయస్థాయిలో టూరిస్ట్ స్పాట్‌గా మార్పు!

ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్‌మోహన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, నాగిరెడ్డిపేట మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. గోపాల్‌పేట్ బస్టాండ్ ఆధునికీకరణ, జాతీయ రహదారి పనుల వేగవంతం, గోపాల్‌పేట్ లైటింగ్ వంటి ప్రధాన హామీలను ఆయన ఇప్పటికే పూర్తి చేశారు. - అంతేకాకుండా, చారిత్రక పోచారం ప్రాజెక్ట్‌ను జాతీయ టూరిస్ట్ స్పాట్‌గా తీర్చిదిద్దడానికి చొరవ తీసుకుంటూ ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి (నాగిరెడ్డిపేట్)**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇచ్చిన మాట నిలబెట్టుకునే డైనమిక్ నాయకుడిగా ఎమ్మెల్యే మదన్‌మోహన్ తనదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా నాగిరెడ్డిపేట మండల ప్రజలకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రధాన హామీలను వేగంగా అమలు చేస్తూ, ఈ ప్రాంతాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు.

**నెరవేరిన ప్రధాన హామీలు:**

నాగిరెడ్డిపేట మండల ప్రజల చిరకాల కోరిక అయిన గోపాల్‌పేట్ బస్టాండ్‌ను ఆధునికీకరించి అతి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. అలాగే, ప్రయాణ సౌకర్యాలను మెరుగుపరచడానికి జాతీయ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయడంతోపాటు, గోపాల్‌పేట్‌లో మెరుగైన సౌకర్యాల కోసం లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయించారు. ఈ హామీలన్నీ నెరవేర్చడం పట్ల మండల ప్రజల నుండి హర్షం వ్యక్తమవుతోంది.

**పోచారం ప్రాజెక్టుపై ఎమ్మెల్యే దృష్టి:**

అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా, ఈ ప్రాంతానికి పర్యాటక శోభను తీసుకురావడానికి ఎమ్మెల్యే మదన్‌మోహన్ చొరవ తీసుకుంటున్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని చారిత్రక పోచారం ప్రాజెక్ట్‌ను జాతీయస్థాయిలో టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రాజెక్టు చుట్టూ మౌలిక వసతులు,



పర్యాటక ఆకర్షణలు కల్పించి, స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచాలనే లక్ష్యంతో ఆయన కృషి చేస్తున్నారు. సంక్షేమ, అభివృద్ధి పనుల్లో ఎమ్మెల్యే మదన్‌మోహన్ చూపుతున్న నిబద్ధత, వేగం పట్ల నాగిరెడ్డిపేట ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ, తమ అభిమానాన్ని చాటుతున్నారు.

# రైతులకు ఆదర్శం: సెలవు లేని సేవ- తాండూరు పిఎసిఎస్ చైర్మన్ ఆకిరి గంగిరెడ్డి

**నీలగిరి వార్త- ఎల్లారెడ్డి ప్రతినిధి (తాండూరు/కిచ్చన్నపేట్):**

ఎల్లారెడ్డి నియోజకవర్గం, తాండూరు(కిచ్చన్నపేట్) పిఎసిఎస్ చైర్మన్ ఆకిరి గంగిరెడ్డి నిరంతర సేవ, స్థానిక రైతులకు గొప్ప స్ఫూర్తినిస్తోంది. ఎమ్మెల్యే మదన్‌మోహన్, సీఎంల నుండి స్ఫూర్తి పొందిన తాను, సెలవు దినమైన ఆదివారం కూడా విధుల్లో ఉండి రైతు సేవలో అంకితమవుతున్నానని ఆయన తెలిపారు.ఉత్తమ రైతు- శంకరయ్య:గంగిరెడ్డి ప్రత్యేక మార్గదర్శకత్వంలో, తాండూరు గ్రామానికి చెందిన రైతు బైండ్ల శంకరయ్య సంవత్సరాలుగా ఎకరానికి 30 క్వింటాళ్ల అధిక వరి దిగుబడి సాధిస్తూ 10 మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా రైతు శంకరయ్య మాట్లాడుతూ... "పిఎసిఎస్ చైర్మన్ గంగిరెడ్డి మరియు సిబ్బంది అనుక్షణం అందుబాటులో ఉంటారు. సీజన్‌లో ఆదివారం కూడా రాత్రి వరకు పనిచేసి, ఎరువులు, ఇతర విషయాల్లో సహకరిస్తారు. వారి సహకారం వల్లే అధిక దిగుబడి సాధించగలుగుతున్నాను," అని కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి రైతుతో వ్యక్తిగత మమకారాన్ని పెంచుకుంటూ, రైతులను అభివృద్ధి పథంలో తీసుకెళున్న ఈ ఇద్దరి కృషి తాండూరు వ్యవసాయ రంగానికి కొత్త దిశానిర్దేశం చేస్తోంది గ్రామవాసులు తెలిపారు.




# వేములవాడ రాజన్న క్షేత్రంలో సినీ నటుల మొక్కులు

## వెండి తెర హాస్యనటుడు క్యారెక్టర్ ఆర్టిస్ట్ రచ్చ రవి స్థానిక సినీ నటుడు వారాల దేవయ్య

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో పవిత్ర కార్తీక పౌర్ణమి సందర్భంగా వేములవాడ రాజన్న సన్నిధి ఆధ్యాత్మిక వాతావరణంలో సినీ ప్రముఖులు దర్శనాలు చేసుకున్నారు స్థానిక సినీ నటుడు వారాల దేవయ్య సహకారంతో వెండి తెర హాస్యనటుడు మరియు క్యారెక్టర్ ఆర్టిస్ట్ రచ్చ రవి తన నటించిన చిత్రం, నందమూరి నటసింహం బాలకృష్ణ మరియు దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందుతున్న "అఖండ 2" సినిమా ఘన విజయం సాధించాలని కుటుంబ సమేతంగా బద్ది పోచమ్మ తల్లి, రాజరాజేశ్వర స్వామి, మరియు భీమన్న స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా రచ్చ రవితో పాటు సినీ నటుడు, విలన్ పాత్రదారి మరియు తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్టు యూనియన్ జాయింట్ సెక్రటరీ కె. రామ్ మోహన్ కూడా పాల్గొన్నారు వేములవాడ పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన సందర్భంగా వారాల దేవయ్య రచ్చ రవి మరియు రామ్ మోహన్‌లను ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఎల్లారెడ్డి పోలీసుల మెరుపు దాడి:

## బ్రాహ్మణపల్లి వద్ద జూదం ఆడుతున్న నలుగురు అరెస్ట్!

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

విశ్వసనీయమైన సమాచారం ఆధారంగా ఎల్లారెడ్డి పోలీసులు బ్రహ్మణపల్లి గ్రామ పరిసర ప్రాంతంలో దాడి నిర్వహించి, జూదం ఆడుతున్న కొంతమందిని పట్టుకున్నారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ.12,510/ నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు మరియు మూడు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై సంబంధిత చట్టపరమైన సెక్షన్ల ప్రకారం తెలంగాణ గేమింగ్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.ప్రజలు ఇలాంటి అక్రమ జూద కార్యకలాపాలలో పాల్గొనకుండా ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఎల్లారెడ్డి పోలీసులు కోరుతున్నారు.



# పీఎం జన్మన్ గృహ ల నిర్మాణం

## బకాయి లు వెంటనే పంపిణీ చేయాలి

**డుంబ్రిగుడ నీలగిరి వార్త (ప్రతినిధి)**

పీఎం జన్మన్ నిర్మాణం గృహాల బకాయిలు వెంటనే ఇవ్వాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కే సూర్య నారాయణ డిమాండ్ చేశారు. మండలకేంద్రం స్థానికఆదివాసీ గిరిజన సంఘం కార్యలయంలో గిరిజన సంఘంమండలకమిటి సమావేశం ఆదివారం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూమండల వ్యాప్తంగా నిర్మించుకున్నపీఎం జన్మన్ గృహ లబ్దిదారులకు బకాయి ఉన్న హౌసింగ్ బిల్లు లుఅందించాలని. పెంచిన లక్ష రూపాయల తో కలిపి 10లక్షలు ఇ వ్వా లని ఆయన కూటమి ప్రభుత్వ నికి డిమాండ్ చేశారు.. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు!.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు. పి.డొంబు. పి.మోహన్ దాస్.వి.వసంత్ కుమార్.కె.రామకృష్ణ.కె.భాస్కరావు..కె.రాంబాబు పాల్గొన్నారు.



# స్వయం భూ కార్యసిద్ది గణపతి ఆలయంలో సామూహిక లక్ష్మి గణపతి హెూమం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి.**

రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయం భూ కార్యసిద్ది గణపతి దేవస్థానంలో కార్తిక బహుళ చవితి పర్వదినం పురస్కరించుకుని ఆదివారం భక్తులు, మహిళలు, పుర ప్రముఖుల చే సామూహికంగా లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. స్వయం భూ శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి సన్నిధిలో కార్తీక బహుళ చవితి సంకట హర చతుర్ధి ఆదివారం సందర్భంగా సామూహిక శ్రీ లక్ష్మీ గణపతి హెూమం పంచామృతాభిషేకం అనంతరం విశాఖకు చెందిన గొల్లు సత్యనారాయణ బంగారు తల్లి., కర్రి విజయభాస్కర్ హిమబిందు వారి ఆర్థిక సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులచే మహా గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, అనంతరం సామూహిక లక్ష్మి గణపతి హెూమం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి వెంకట్రావు తెలియజేసారు. కార్తిక బహుళ చతుర్ధి మహా విశేషమని ప్రధాన అర్చకులు తెలిపారు. ఉద్యోగ అవకాశాలు, దీర్ఘకాల కోరికలు, ఇబ్బందులు, గ్రహ బాధలు నుండి ఉపశమనం పొందడానికి లక్ష్మీ గణపతి హెూమం లో పాల్గొనడం ఉత్తమమని వేద పండితులు తెలియ జేశారు. ..... గణపతి అధర్వణశీర్షం, ఉపనిషత్ పారాయణ సంకల్పం చేసుకొని, సమస్యలు ఉన్నాయి అనుకున్న వారు సాయంత్రం వరకు ఉపవాసం ఉండి పారాయణం చేసుకోవాలి అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు సంగీస మహేష్ సంగీస విగ్నేష్, స్వయం భు శివాలయం చైర్మన్ గూనూరు సురేష్, ప్రధాన అర్చకులు కొడమంచలి షణ్ముఖ శాస్త్రి (శ్రీనివాస్), కొడమంచిలి చలపతి రావు, పట్టణ ప్రముఖ వేద పండితులు, ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్.వి.వి. సత్యానా రాయణ మూర్తి, ఆలయ ఉత్సవ కమిటీ అధ్య క్షుడు పసుమర్తి సాంభ శివరావు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా పరమశివునికి సహస్రఘటభిషేకము

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు సనాతనసాంప్రదాయాలను కాపా డుకుంటూ సనాతన ఆచారాలను పాటించుట వలన సద్గతులు కలుగుతాయని శాస్త్రా లు ఘోషిస్తున్నాయని అర్చకులు మానేపల్లి సుబ్రహ్మణ్య శాస్త్రి అన్నారు. కొవ్వూరు పట్టణంలోని సంస్కృత పాఠశాల నందు వెంచేసియున్న శ్రీ లలితా పార్వతి సమేత గోష్పదేశ్వర స్వామి వారి ఆలయం నందు స్వామివారికి సహస్ర ఘటాభిషేకాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తులు కొవ్వూరు గోష్పాద క్షేత్రం గోదావరి దగ్గర నుండి రాగి బిందెలలో గోదావరి నీరు తీసు కుని భారతీయ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా కేరళ వాయిద్యాలతో వీరభద్రుని సంబరంతో దేవతామూర్తులు రథముతో కోలాటంతో డప్పులతో నృత్యాలతో బాణాసంచి కాల్పులతో కార్యక్రమాలతో గోదావరి జలాలతో పట్టణంలో ఊరేగింపుగా వచ్చి సంస్కృత పాఠశాలలో వేంచేసి ఉన్న శ్రీ లలితా పార్వతీ సమేత గోష్పదేశ్వర స్వామి వారికి అభిషేకించారు. మరియు మానస సరోవరం కోనేరులోని జలాలతో స్వామివారికి స్వయంగా అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మానేపల్లి సుబ్రహ్మణ్య శాస్త్రి మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి సకాలంలో పంటలు పండి లోకం సుభిక్షంగా ఉండాలని సంకల్పంతో ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో పరమేశ్వరునికి సహస్ర గటాభిషేకాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. భక్తులు విశేషంగా పాల్గొని భక్తిశ్రద్ధలతో కోనేరు జలాలతో స్వామివారికి అభిషేకం జరిపించుకొని తీర్ధ ప్రసాదములు స్వీకరించారు అన్నారు



# శారదా నది నుండి ఇసుక అక్రమ తరలింపు!

## అక్రమంగా తరలిపోతున్న అడ్డుకోని అధికారులు!

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తరలించి అక్రమార్కులు జేబులు నింపుకుంటున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పై సర్వత్రా విమర్శలు వెతుతున్నాయి. అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లోని పలు ప్రాంతాల నుండి అక్రమార్కులు ఇసుకను తరలించి విక్రయించి తమ గల్లా పెట్టుకుని నింపు కుంటున్నారు. పట్టపగలు బహిరంగంగా పోలీస్ స్టేషన్ రెవెన్యూ కార్యాలయాల ఎదురుగా ట్రాక్టర్ల పై ఇసుకను తరలిస్తున్న అధికారులు మీనా మీసాలు లెక్కిస్తున్నారే కానీ వాటిని అడ్డుకున్న పాపాన పోలేదని విమర్శలు లేకపోలేదు. మండలం లోని ముద్దూర్తి గ్రామం నుండి దర్జాగా రవాణా చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో గ్రామ పెద్దల సమక్షంలో ఇసుక వేలం పాటలు పెడుతూ ఉన్నారు. ఇంత జరుగుతున్నా మండల స్థాయి అధికారులు నిమ్మకు నీరేత్తనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజాసంఘాలు ఆరోపించేస్తున్నాయి. గ్రామాల్లో ఇసుక పాటలు అధికార పార్టీ నేతల అండదం డలతో జరుగుతున్నాయని గ్రామస్తులు బహిరంగంగా చెబుతున్నారు. ఆ గ్రామాల్లో ఉదోగ్యగం చేస్తున్న వీఆర్వోలు, వీఆర్ఏలు, సచివాలయ ఉద్యోగస్తులకు తెలిసిన తెలవనట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. మండలంలోని లక్కవరం. గవరవరం, ముద్దుర్తి,చౌడువాడ, విజయ రామరాజుపేట, భోగాపురం, గౌరీపట్నం, ముకుందపురం గ్రామాలకు నదులు అనుసంధానమై ఉండడంతో అక్ర మార్కులు గడ్డలను తవ్వి మరి ఇసుకను తరలించి విక్రయించి జేబుల నింపుకు ంటున్నారు. ఇటీవల కొన్ని పత్రికల్లో కథనాలు ప్రచురితమైన అధికారులు తెలిసి తెలియనట్టు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారే కానీ అక్రమ ఇసుక రవాణాను నిరోధించేందుకు శ్రద్ధ చూపడం లేదు. ఎటువంటి అనుమతులు లేకుండా క్వారీలు నిర్వహించి జెసిబి లతో ఇసుకను తీసి డాక్టర్లపై తరలించి విక్రయాలు చేస్తున్నారు. అదే కాకుండా ముద్దుర్తిలో బెల్లం పెనాలపై ఇసుకను ఒడ్డుకు చేర్చి డాక్టర్లపై తరలించి విక్రయిస్తున్నారు. ముద్దుర్తిలో ఓ వి ఆర్ ఎ ఎన్ని ట్రాక్టర్లు వచ్చాయి, ఏ ట్రాక్టర్ ఎన్ని లోడులు ఇసుక తీసుకెళ్ళింది నెంబర్లు సైతం పుస్తకంలో నమోదు చేసి విక్రయాలు చేస్తున్నారంటే ఇసుక మాఫియా ఎలా చెలరేగిపోతుందో ఇట్టే అర్ధమవుతుంది. దర్జాగా ఇసుకను బహిరంగంగా తరలిస్తున్న సంబంధిత యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరించడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకపక్క అక్రమంగా నిషేధిత స్థలాల్లో ఇసుకను తీస్తే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశిస్తున్న అధికారులు స్పందించకపోవడం గమనార్హం. ముద్దుతిలో లోతైన ప్రాంతంలో బెల్లం పెనాలపై వెళ్లి ఇసుకను సేకరిస్తున్నారు ఈ సమయంలో ప్రాణాలు



పోయే పరిస్థితి కూడా లేకపోలేదు ప్రాణాలు పోతే పరుగులు తీసే అధికారులు వాటిని ముందస్తు నివారణ చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

# పల్లెటూరులో మద్యం గొలుసు దుకాణాల ఏరులై పోతుంది - నిద్రమత్తులో ఎక్సైజ్ అధికారులు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం పరిసర గ్రామాల్లో కూటమి నాయకులు, ఎక్సైజ్ అధికారుల అండ దండలతో మద్యం గొలుసు దుకాణాలు జోరు ఎక్కువైందని గ్రామస్తులు, మహిళలు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం నాయకులు, సచివాలయం, ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లోనే గ్రామాల్లోని మద్యం గొలుసు దుకాణాల్లో అమ్మకాలు జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఎక్సైజ్ అధికారులకు గ్రామాల్లో మద్యం దుకాణాలు ఎక్కడెక్కడ ఉన్నవి తెలిసినప్పటికీ,... తెలియనట్లుగా నటిస్తున్నారని ప్రజాసంఘాలు వారు, మహిళలు ఆరోపిస్తున్నారు. పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడు మాత్రమే చోడవరం సర్కిల్ ఎక్సైజ్ అధికారులు మండలంలోని ఒకటి అర దాడులతో పదేపదే ఒకటి రెండు మద్యం గొలుసు దుకాణాలు వారినే పట్టుకున్నట్లు రికార్డుల్లో చూపిస్తున్నారనేది అధికారిక బోగట్టా. యదార్ధంగా మండలాల్లో పలు గ్రామాల్లో చిల్లర దుకాణాలు పాన్ దుకాణాల్లో మద్యం గొలుసు దుకాణాలను స్థానిక కోటమి నాయకులు ఎక్సైజ్ అధికారుల అండదండలతో యదేచ్చగా నిర్వహిస్తున్నారు. గ్రామ అభివృద్ధి నిమిత్తం ఆయా సర్పంచులు, కూటమి నాయకులు,.... ఎక్సైజ్ అధికారులకు కొంత నగదు ముట్టజెప్పి, ... గ్రామ పెద్దల సమక్షంలో తమ జీవనోపాధి కోసం మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. సుమారు మూడు లక్షల నుండి పది లక్షల వరకు నగదును గ్రామ సర్పంచ్, వార్డ్ నెంబర్లు గ్రామ పెద్దలు సమక్షంలో కూటమి నాయకులు, సర్కిల్ ఎక్సైజ్ అధికారుల సమక్షంలో నిర్వహించిన వేలం పాటల్లో .... జీవనోపాధి నిమిత్తం గొలుసు దుకాణాలు పాడుకున్నట్లు చెబుతున్నారు. కానీ పది రోజులకు ఒకసారి మా బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు దాడులు చేస్తూ ఆర్థికంగా మానసికంగా హింసిస్తున్నట్లు గొలుసు దుకాణాల వారు ఆరోపిస్తున్నారు. చోడవరం పట్టణంలో రాత్రి పది తర్వాత, మద్యం దుకాణాల పక్కనే గల పాన్ షాపులు, కొన్ని దుకాణాలలోను (చోడవరం - చీడికాడ రోడ్డులో ) వెంకటేశ్వర స్వామి ఆర్చితుడుగా. వెంకన్నపాలెం వైన్ షాప్ దగ్గర. గోవాడ వైన్ షాప్



ప్రాంతంలో. గవరవరం వైన్ షాపు ఆ ఏరియాలో. చోడవరం చిన్న బజార్జంక్షన్ లో. జన్నవరం జంక్షన్ లో.రోడ్డురాత్రి పగలు తేడా లేకుండా మద్యం అమ్మకాలు కొనసాగిస్తూనే ఉన్నారు. మద్యం గొలుసు దుకాణాలు లేవని ఎక్సైజ్ అధికారులు,..... మద్యం అమ్మకాల్లో తరచూ నష్టాలు వస్తున్నాయంటూ ప్రభుత్వ మద్యం దుకాణాల వారు ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందని గ్రామస్తులు, ప్రజాసంఘాల వారు చెబుతున్నారు. దీనిపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు నిఘా ఉంచాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

# కోటి సంతకాల ప్రజాఉద్యమ పోస్టర్ ఆవిష్కరణ

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై ప్రజా ఉద్యమం కోటి సంతకాల సేకరణ పోస్టర్లను ఆవిష్కరించిన కొవ్వూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ తలారి వెంకట్రావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు నియోజవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి కొవ్వూరు వైసిపి పార్టీ కార్యాలయంలో ఆదివారం కోటి సంతకాల ప్రజా ఉద్యమ పోస్టర్ ను ఆవిష్కరించిన ఇంచార్జ్ తలారి వెంకట్రావు తలారి వెంకట్రావు మాట్లాడుతూ పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో వైయస్ జగన్ మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుడితే ప్రైవేటీకరణ ద్వారా వాటిని సీఎం చంద్రబాబు పేదలకు దూరం చేస్తున్నారని దీనిపై ప్రజా ఉద్యమం చేపట్టామని ప్రతి గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేస్తామని ఈ నెల 12వ తారీఖున కొవ్వూరు బస్టాండ్ నుంచి ర్యాలీగా బయలుదేరి ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తామని ఈ కార్యక్రమానికి నియోజవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు హాజరవ్వాలని అన్నారు: ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు విజయ సారథి ఎంపీపీ మట్టా వీరస్వామి యువజన నాయకులు కంఠమణి రమేష్ బోలిపో రమేష: కొవ్వూరు టౌన్ ప్రెసిడెంట్ చిట్టూరి అన్నవరం కమిడి శ్రీను,ర నాగేశ్వరరావు ముదునూరి నాగరాజు,పరిమి సోమరాజు, నియోజవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మెడికల్ కాలేజీలు ప్రవేటికరణ ను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో భాగంగా తాళ్లపూడి మండలం లో ఉద్యమాన్ని ప్రారంభించారు. కొవ్వూరు వైసిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆదేశాలతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ పై ఇచ్చిన పిలుపుమేరకు కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో ఎంపీపీ జొన్నకుటి పోసిరాజ్ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఆదివారంప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజ, వైఎస్ఆర్సిపి నాయకులు చిర్ర గంగారావు తిగిరిపల్లి ప్రసాద్ ఒరిగేటి అశోక్, కొప్పాక ప్రసన్నకుమార్ గుంటూరు చినబాబు, పసలపూడి శాంత కుమరి, రాజ్ తదితరులు పాల్గొన్నారు



# వెంకన్నపాలెంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో ఉరుకుటి పెద్ద రాము నాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు ప్రారంభించారు. వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు రక్తదానం శిబిరం నిర్వహించారు. 150 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా, వారిలో 50 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని వైద్యులు తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొన్న 40 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కనిశెట్టి మత్స్యరాజు, మండల పార్టీ అధ్యక్షులు, గవర కార్పొరేషన్ డైరె క్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, గ్రామ సర్పంచ్ మొల్లి ఈశ్వర్ రావు, ఎంపీటీసీ లు ఎం.రమణ, కొట్టాపు చిన్న, గుమ్మాల సత్తిబాబు, నేమాల హరి, టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఓటీటీలోకి సిద్ధు జొన్నలగడ్డ ‘తెలుసు కదా’ .. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ఈ నెల 14 నుంచి అందుబాటులోకి రానున్న చిత్రందీపావళికి థియేటర్లలో విడుదలైన రొమాంటిక్ డ్రామాసిద్ధు, రాశీఖన్నా, శ్రీనిధి శెట్టి ప్రధాన పాత్రధారులుఈ చిత్రంతోనే దర్శకురాలిగా మారిన నీరజ కోనయూత్ ఐకాన్ సిద్ధు జొన్నలగడ్డ, రాశీఖన్నా, శ్రీనిధి శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన రొమాంటిక్ డ్రామా ‘తెలుసు కదా’. దీపావళి కానుకగా అక్టోబరులో థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 14వ తేదీ నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది.ప్రముఖ కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన ఈ చిత్రంతో దర్శకురాలిగా పరిచయమైన సంగతి తెలిసిందే. థియేటర్లలో ఈ సినిమాను చూడలేకపోయిన ప్రేక్షకులు ఓటీటీ విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముక్కోణపు ప్రేమకథ నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కింది.ఈ సినిమా కథ విషయానికొస్తే.. అనాథ అయిన వరుణ్ (సిద్ధు జొన్నలగడ్డ) తనకు ఓ మంచి కుటుంబాన్ని ఏర్పరుచుకోవాలని కలలు కంటాడు. ఈ క్రమంలో కాలేజీలో రాగ (శ్రీనిధి శెట్టి)తో ప్రేమలో పడతాడు. కానీ కొన్ని కారణాల వల్ల ఆమె అతనికి దూరమవుతుంది. ఆ తర్వాత అంజలి (రాశీఖన్నా)ను పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభిస్తాడు. సంతోషంగా సాగిపోతున్న వారి వైవాహిక జీవితంలో ఓ ఊహించని సమస్య ఎదురవుతుంది. అదే సమయంలో వరుణ్ జీవితంలోకి రాగ తిరిగి ప్రవేశిస్తుంది. ఆ తర్వాత ఏం జరిగింది? రాగ అసలు వరుణ్‌ను ఎందుకు వదిలి వెళ్లింది? ఈ ముగ్గురి మధ్య బంధం ఎలాంటి సంఘర్షణకు దారితీసిందనేదే ఈ చిత్ర కథ.

# ‘ది గర్ల్ ఫ్రెండ్’ నా హృదయంలో నిలిచిపోయే సినిమా: అను ఇమ్మాన్యుయేల్



ది గర్ల్‌ఫ్రెండ్’ సినిమా తనకు ఎంతో ప్రత్యేకమని చెప్పిన అను ఇమ్మాన్యుయేల్ దుర్గ పాత్ర చిన్నదే అయినా అరుదైన సంతృప్తిని ఇచ్చిందని వెల్లడిరష్మిక నిజాయతీ, ఆప్యాయత సెట్‌లో ప్రతి క్షణాన్ని గుర్తుండిపోయేలా చేశాయన్న అనుఇంత అందంగా నన్ను ఏ సినిమాలోనూ చూపించలేదన్న నటిమహిళల పాత్రలను లోతుగా రాసిన దర్శకుడు రాహుల్‌కు ప్రత్యేక ధన్యవాదాలురష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించిన ‘ది గర్ల్‌ఫ్రెండ్’ చిత్రంలో కీలకమైన దుర్గ పాత్ర పోషించిన నటి అను ఇమ్మాన్యుయేల్, ఈ సినిమా తన హృదయంలో ఎప్పటికీ ప్రత్యేకంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ చిత్రం విడుదలైన సందర్భంగా, చిత్ర యూనిట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక భావోద్వేగపూరితమైన పోస్ట్ చేశారు.“ది గర్ల్‌ఫ్రెండ్ నాకు ఎప్పుడూ ప్రత్యేకమే. దుర్గ పాత్ర నిడివి తక్కువే అయినా, అది నాకు అరుదుగా లభించే ఒక పరిపూర్ణమైన సంతృప్తిని ఇచ్చింది. ఆ పాత్రలో ఒక నిశ్శబ్దమైన బలం ఉంది. మాటల కన్నా మౌనంతోనే ఎక్కువగా మాట్లాడే తత్వం అది. ఆ పాత్రకు జీవం పోసే క్రమంలో, నాలో నేను కూడా ఒక కొత్త కోణాన్ని కనుగొన్నాను” అని అను తన పోస్ట్‌లో పేర్కొన్నారు.ఇంత ముఖ్యమైన పాత్రకు తనను నమ్మినందుకు దర్శకుడు రాహుల్ రవీంద్రన్‌కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. “మహిళల పాత్రలను ఇంత నిజాయతీగా, లోతుగా రాసినందుకు మీకు ధన్యవాదాలు. ఈ పాత్రలో నటించేటప్పుడు మీరు అక్షరాలా నా చేయి పట్టుకుని నడిపించారు. మీతో ప్రతి సంభాషణా ఎంతో అద్భుతంగా అనిపించింది” అని రాహుల్‌ను ఉద్దేశించి రాశారు.ఈ చిత్రంలో కథానాయికగా నటించిన రష్మిక మందన్నపై కూడా అను ప్రశంసలు కురిపించారు. రష్మిక ఆప్యాయత, నిజాయతీ సెట్‌లో ప్రతి క్షణాన్ని గుర్తుండిపోయేలా చేశాయని చెబుతూ, “నువ్వు ఎప్పుడూ అన్నింటిలోనూ ఉత్తమమైనది పొందాలి” అని ఆమెను అభినందించారు.

# పెళ్లి విషయంలో అలా ఎప్పుడూ ఆలోచించలేదు: హీరోయిన్ ఆనంది!



వరంగల్ అమ్మాయిగా ఆనంది తన అసలు పేరు రక్షిత అని వెల్లడి‘ఈ రోజుల్లో’ సినిమాతో ఎంట్రీ  తమిళంలో ఎక్కువ ఛాన్సులు వచ్చాయని వివరణ అందమైన అమ్మాయిని చూడగానే ఎవరైనా సరే కనుముక్కుతీరు బాగుంది అని చెప్పుకుంటారు. ఇక పలువరుస .. నవ్వు .. ప్రత్యేక ఆకర్షణగా చెప్పుకునేవారుంటారు. ఎలాంటి అలంకరణ లేకపోయినా ఎంతో అందంగా ఉంది .. అసలైన అందమంటే ఇదేకదా అనుకుంటారు. అలాంటి లక్షణాలు కలిగిన కథానాయికగా ‘ఆనంది’ కనిపిస్తుంది. వరంగల్ కి చెందిన ఆనంది, తెలుగు ..తమిళ భాషల్లో స్టార్ హీరోయిన్ అనిపించుకుంది. తాజాగా ‘సుమన్ టీవీ’కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె అనేక విషయాలను గురించి మాట్లాడారు. “నా అసలు పేరు రక్షిత. చిన్నప్పటి నుంచి నాకు డాన్స్ అంటే చాలా ఇష్టం. తమిళ సినిమా చేస్తున్న సమయంలో దర్శకుడు ప్రభు సాల్మన్ గారు నా పేరును ‘ఆనంది’గా మార్చారు. టీవీకి సంబంధించిన ఒక గేమ్ షో కోసం నన్ను ఓంకార్ గారు పరిచయం చేశారు. ఆ షోలో నన్ను చూసిన దర్శకుడు మారుతి గారు ‘ఈ రోజుల్లో’ సినిమాలో ఛాన్స్ ఇచ్చారు. అలా నా సినిమా ప్రయాణం మొదలైంది. అయితే ఆ తరువాత తెలుగులో కంటే తమిళంలో ఎక్కువ అవకాశాలు వచ్చాయి. ఇంతకాలం పాటు సినిమాలు చేస్తానని నేను అనుకోలేదు” అని అన్నారు. “ఎలాంటి సినిమా నేపథ్యం లేని కుటుంబం నుంచి వచ్చాను. స్టార్ స్టేటస్ వచ్చింది గనుక, ఆ కేటగిరికి చెందినవారినే పెళ్లి చేసుకోవాలని నేను ఎప్పుడూ అనుకోలేదు. ఒక సినిమా షూటింగు సమయంలో .. సెట్లోనే నేను సొక్రటీస్ ను చూశాను. అప్పుడే మా పరిచయం జరిగింది. అతడి అభిప్రాయాలు .. అభిరుచులు నాకు నచ్చాయి. అలా 23 ఏళ్లకే .. పెద్దల అంగీకారంతోనే మా పెళ్లి జరిగింది.

# చిరంజీవికి క్షమాపణ చెప్పిన రామ్ గోపాల్ వర్మ



శివ సినిమా రీరిలీజ్ పై ప్రశంసలు కురిపించిన చిరంజీవిచిరు వీడియోపై స్పందిస్తూ క్షమాపణలు చెప్పిన ఆర్జీవీతెలియక మిమ్మల్ని బాధపెట్టి ఉంటే క్షమించాలన్న వర్మ‘శివ’ ఒక సినిమా కాదు విప్లవం అని కొనియాడిన మెగాస్టార్సైకిల్ చైన్ సీన్ ఇప్పటికీ మర్చిపోలేనన్న చిరంజీవివర్మ తెలుగు సినిమా భవిష్యత్ అని ఆ రోజే అనుకున్నా అన్న చిరుసంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మెగాస్టార్ చిరంజీవికి క్షమాపణలు తెలిపారు. తెలుగు సినిమా గతిని మార్చిన ‘శివ’ చిత్రం రీరిలీజ్ సందర్భంగా చిరంజీవి ఆ సినిమాపై, తనపై ప్రశంసలు కురిపిస్తూ ఓ వీడియో విడుదల చేయగా, దానిపై వర్మ స్పందించారు. “తెలియకుండా మిమ్మల్ని ఎప్పుడైనా బాధపెట్టి ఉంటే నన్ను క్షమించండి” అంటూ ఆయన ట్వీట్ చేశారు. చిరంజీవి గొప్ప మనసును ఈ సందర్భంగా కొనియాడారు.వివరాల్లోకి వెళితే.. అక్కినేని నాగార్జున హీరోగా రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో 1989లో వచ్చిన కల్ట్ క్లాసిక్ ‘శివ’ నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో, మెగాస్టార్ చిరంజీవి ‘ది పంచ్ ఆఫ్ శివ’ పేరుతో విడుదలైన డాక్యుమెంటరీ వీడియోలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ‘శివ’ ఒక సినిమా కాదని, అదొక విప్లవమని చిరంజీవి అభివర్ణించారు. ఆ సినిమా చూసినప్పుడు షాకింగ్ గా అనిపించిందని, తెలుగు సినిమాకు కొత్త ఒరవడి సృష్టించిందని కొనియాడారు.ముఖ్యంగా సైకిల్ చైన్ లాగే సన్నివేశాన్ని ఇప్పటికీ మర్చిపోలేనని, అదొక కల్ట్ సీన్‌గా తన మనసులో నిలిచిపోయిందని గుర్తుచేసుకున్నారు. నాగార్జున నటనలోని తీవ్రత, అమల, రఘువరన్‌ల పాత్రలు సినిమాకు ప్రాణం పోశాయని అన్నారు. ఈ సినిమా నేటి తరం కూడా చూడాలని, అప్పట్లోనే ఎంత ఆధునికంగా తీశారో తెలుసుకోవాలని చిరు ఆకాంక్షించారు.